


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 5 నవంబర్ 2024 14పేజీలు


## ప్రజల గొంతు తడిపే

# అద్భుత స్కీం అమృత్

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



- ప్రతి ఇంటికీ నీరు అందించాలన్నదే మా లక్ష్యం
- కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అమృత్ పథకం అమలవుతోంది
- అభివృద్ధి విషయంలో పార్టీలకు అతీతంగా పనిచేస్తాం
- టెంపుల్ సర్క్యూట్ పరిధిలోకి వేములవాడ, కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయాలు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో..




## అంగన్‌వాడీ కేంద్రాలు..

# ఇక ప్రీ స్కూళ్లు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

2లో..

- చిన్నారుల కోసం బొమ్మలతో అలంకరణ
- కరీంనగర్ అర్బన్ ప్రాజెక్టులో 43 కేంద్రాల ఎంపిక
- మొదటి దశలో 8 కేంద్రాలు ఏర్పాటు




## తూకంలో జాప్యం..

# దళారుల చేతుల్లో ధాన్యం

- తడిసిన ధాన్యంతో తంటాలు పడుతున్న రైతులు

సూర్య గంగాధర

ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద అమ్మగామనుకుంటే తూకంలో జాప్యం వల్ల దళారుల చేతుల్లో ధాన్యాన్ని పోయవలసి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గంగాధర మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం గత పది రోజుల క్రితం ప్రారంభించారు. ధాన్యం తూకం వేయడంలో ఆలస్యం కారణంగా వ్యాపారస్తులు రైతుల వద్ద నుండి ధాన్యాన్ని సేకరిస్తున్నారు. క్వింటాలు ధాన్యానికి (మిగతా 2లో)





## రాజన్న ఆలయంలో

2లో..

# కార్తీక సందడి

సూర్య వేములవాడ





## మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు

సూర్య ధర్మారం

- కలెక్టర్ కోయ శ్రీహర్ష
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్

2లో..



# ప్రజల గొంతు తడిపే అద్భుత స్కీం అమృత్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ప్రజల గొంతు తడిపే అద్భుతమైన పథకం అమ్రుత్ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ సిరిసిల్ల బైపాస్ రోడ్డు సమీపంలోని ప్రజారోగ్య శాఖ కార్యాలయం వద్ద విలీన గ్రామాల కోసం అమ్రుత్ 2 స్కీం కింద ఫిల్టర్ బెడ్ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్రుత్ 1 కింద దేశవ్యాప్తంగా రూ.50 వేల కోట్లను ఖర్చు చేసి నూతనంగా 1 కోటి 34 లక్షల నీటి కనెక్షన్లు అందించడంతోపాటు 1 కోటి 2 లక్షల మురుగునీటి కనెక్షన్లు ఇచ్చామని వెల్లడించారు. అమ్రుత్ 2 లో భాగంగా రూ.2.99 లక్షల కోట్ల వ్యయంతో దేశంలోని మున్సిపాలిటీలు, నగరాల్లో నీటి కోసం అల్లాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చబోతున్నామన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి అమ్రుత్, 1, 2 కింద రూ.6876 కోట్లను కేటాయిస్తున్నట్లు తెలిపారు. కరీంనగర్ నగర పాలక సంస్థ పరిధిలో ప్రతి ఒక్కరికీ 24 గంటలపాటు తాగునీరు అందించడమే లక్ష్యంగా పనిచేస్తామని, ఈ విషయంలో కేంద్రం తరపున పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని స్పష్టం చేశారు. "రాజకీయాల కంటే అభివృద్ధి ముఖ్యం. ఎన్నికల వరకే రాజకీయాలు. పగలు, పంతాలకు పోతే అభివృద్ధి చేయలేం. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చలేం. అందుకే కలిసికట్టుగా పనిచేద్దాం. అభివృద్ధిలో కరీంనగర్ ను ఆదర్శంగా నిలుపుదాం"అని



పిలుపునిచ్చారు. అతి త్వరలో కొండగట్టు, వేములవాడ, ఇల్లంద కుంట ఆలయాలను టెంపుల్ సర్క్యూట్ పరిధిలోకి తీసుకొచ్చి నిధులు మంజూరు చేయించేందుకు క్రుషి చేస్తానని హామీ ఇచ్చారు. కరీంనగర్ లోని టీటీడీ దేవస్థానానికి నిధుల మంజూరు అంశంపైనా టీటీడీ ఛైర్మన్ తో మాట్లాడినట్లు తెలిపిన కేంద్ర మంత్రి ఈ విషయంలో సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, ఎంఎల్ఏ గంగుల కమలాకర్, మేయర్ సునీల్ రావు, సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డితోపాటు స్థానిక బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు ,అధికారులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాలు.. ఇక ప్రీ స్కూళ్లు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్చేందుకు చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా మొదటి విడతలో ప్రభుత్వ జెడ్పీ ఉన్నత, ప్రాథమిక, ప్రాధమికోన్నత పాఠశాలల ఆవరణలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా రూపొ ందిస్తున్నారు. కేంద్రాల్లో అందమైన బొమ్మలు, రంగులు వేసి అలంకరిస్తున్నారు. పిల్లలకు పంపిణీ చేసేందుకు స్కూల్ యూనిఫామ్స్ కూడా సిద్ధం చేస్తున్నారు.

**- మొదటి విడతగా 8 కేంద్రాలు**

కరీంనగర్ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో మొత్తం 172 అంగన్‌వాడీ కేంద్రాలుండగా 6,295 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో మొత్తం 43 అంగన్‌వాడీ కేంద్రాలుండగా మొదటి విడతగా చెర్లభూత్కూర్, గోపాల్‌పూర్, ప్రియదర్శినికాలనీ, ఎలబోతారం, సీతారాంపూర్, శాంతినగర్, అసిఫ్‌నగర్, మల్కాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా ఎంపిక చేశారు. ఒక్కో కేంద్రానికి గోడలకు రంగులు వేయడంతో పాటు బొమ్మలు వేసేందుకు రూ.30వేలు కేటాయించారు. ఇటీవలనే ఆయా కేంద్రాలకు రంగులు, బొమ్మలు వేసే పని పూర్తయింది. అవసరమైన ఫర్నీచర్, విద్యార్థులకు పంపిణీ చేసేందుకు స్కూల్ యూనిఫామ్స్ సిద్ధంగా ఉన్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి లాంఛనంగా ప్రారంభించాక జిల్లాలో పూర్వ ప్రాథమిక పాఠశాలలను ప్రారంభించేందుకు అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.

**- ఉచితం స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ**

పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా ఎంపికై న 43 అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు ఉచితంగా స్కూల్ యూనిఫామ్స్ పంపిణీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. డీఆర్‌డీఏ ద్వారా స్వశక్తి సంఘాల మహిళలతో యూనిఫామ్స్ కుట్టించి చి న్నారులకు పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టారు. ఆయా కేంద్రాల్లో మొత్తం 1724మంది విద్యార్థులున్నారు. ఒక్కో విద్యార్థికి రెండు జతల యూ నిఫామ్స్ పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

**- ఆటపాటలతో విద్యాబోధన**

ఇక నుంచి చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో విద్యాబోధన చేయనున్నారు. 3%-%5 ఏళ్ల వయస్సున్న చిన్నారులు అంగన్‌వాడీ కేంద్రాల్లోనే ప్రాథమిక విషయాలు నేర్చుకునేలా తీర్చిదిద్దుతారు. విధ రకాల ఆటలు, వస్తువులతో పూర్వ ప్రాథమిక విద్య అందిస్తారు. కేంద్రాల్లో గోడలపై రంగులు, అంకెలు, వివిధ ఆకృతులు, శరీర అవయవాలు, జంతువులు, పండ్లు తదితర బొమ్మలు వేశారు. అంగన్‌వాడీ టీచర్లు గోడల్లోని బొమ్మలను చూపిస్తూ చిన్నారులకు విద్యాబోధన చేస్తారు.

**- త్వరలో ప్రారంభం**

కరీంనగర్ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టులో మొత్తం 43 కేంద్రాలను పూర్వ ప్రాథమిక పాఠశాలలుగా మార్చేందుకు ఎంపిక చేశాం. మొదటి విడతలో 8 కేంద్రాలకు నిధులు విడుదల చేయగా రంగులు వేసే పని పూర్తయింది. సీఎం రేవంత్‌రెడ్డి పూర్వ ప్రాథమిక పాఠశాలలను లాంఛనంగా ప్రారంభించిన అనంతరం జిల్లాలో ప్రారంభించేందుకు కలెక్టర్ పమేలా సత్పతి ఏర్పాట్లు చేస్తున్నారు.

# రాజన్న ఆలయంలో కార్తీక సందడి

## - స్వామివారిని దర్శించుకున్న వేలాదిమంది భక్తులు

## - కార్తీక సోమవారం అర్చకుల ప్రత్యేక పూజలు

**సూర్య వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో కార్తికమాస సందడి నెలకొంది.



తొలి సోమవారం కావడంతో ధర్మగుండ పుష్కరిలో పుణ్యస్నాల ఆచరించి తెల్లవారుజాము నుంచి మహిళలు, భక్తులు ఆలయాలకు పోటెత్తారు. శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముక్కంటి సన్నిధిలో మహిళలు దీపాలు వెలిగించి, బ్రాహ్మణులకు దీపదానం చేశారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడెమొక్కులను చెల్లించు కున్నారు. స్వామివారి కల్యాణ మండపంలో కార్తిక పురాణ ప్రవచనాల పారాయణం నిర్వహించారు. ఉదయం అర్చకులు స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకదశ రుద్రాభిషేకం, కళ్యాణ మండపంలో మహా లింగార్చన నిర్వహించారు.



సాయంత్రం సామూహిక కార్తిక దీపోత్సవం, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవాలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. రాజన్నను సుమారుగా 50 వేల మంది దర్శించుకున్నట్లుగా ఆలయ అధికారులు తెలియజేశారు. ఎప్పటికప్పుడు అధికారులను దేశానిర్దేశం చేస్తూ, దేవాలయ ఈవో వినోద్ రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.

## తూకంలో జాప్యం....

# దళారుల చేతుల్లో ధాన్యం

(మొదటి పేజి తరువాయి)

దాదాపు 1850 రూపాయల నుండి 1950 రూపాయల వరకు కేటాయించి రైతుల నుండి సేకరించుకుంటున్నారు. వెంటనే తరలిస్తుండగా రిస్కు తగ్గుతుందని భావన రైతుల్లో నెలకొంది. గత ఐదు రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఇదివరకే వరి కోతలు కోసి కేంద్రాలకు తరలించిన కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవడంతో ఇట్టి ధాన్యాన్ని ఆరబెట్టడానికి రైతులు నానా తంటాలు పడుతున్నారు. వాతావరణం కూడా అనుకూలించకపోగా తడిసిన ధాన్యము మొలకత్తే ప్రమాదం నెలకొంది. ఇప్పుడిప్పుడే కోస్తున్న ధాన్యాన్ని రైతులు నేరుగా మిల్లర్లకు తరలించడానికి వెనుక వెనకాడడం లేదు. మిల్లర్ల వద్ద ధాన్యానికి 1950 రూపాయలతో తూకం వేసుకొని కొనుగోలు చేస్తున్నారని అంటున్నారు. దీనివల్ల రైతులకు మద్దతు ధర లభించకపోగా దాదాపు క్వింటాలకు 300 నుండి 400 వరకు నష్టపోవలసి వస్తుంది. ప్రభుత్వం చొరవ తీసుకొని పూర్తిస్థాయిలో కొనుగోలు కేంద్రాల వద్ద తూకం ప్రారంభించి వెంటది వెంట కేంద్రాల నుండి ధాన్యాన్ని తరలిస్తే ప్రస్తుతం వరి కోతలు ప్రారంభించిన రైతులకు కొంత ఊరట కలిగే అవకాశముందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు.

**సూర్య ధర్మారం**

నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై పూర్తిస్థాయిలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ధర్మారం మండలంలోని దొంగతుర్తి , ధర్మారం వ్యవసాయ మార్కెట్ యార్డు, మల్లాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేసి అందుబాటులో ఉన్న వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు రైతుల వద్ద నుంచి నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర పై వేగవంతంగా కొనుగోలు చేసే దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కోతల సమయంలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, హార్వెస్టర్ల వినియోగంలో పాటించాల్సిన పద్ధతులపై అవగాహన కల్పించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు విస్తృతంగా ప్రచారం చేయాలని, రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చూడాలని కలెక్టర్ ఆదేశించారు.కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే సంబంధిత మిల్లులకు లేదా గోదాములకు తరలించాలని, ధాన్యం తరలింపులో ఎక్కడ వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా సహకార అధికారి శ్రీమాల ,కొనుగోలు కేంద్రాల ఇంచార్జి లు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

**-ప్రజావాణిలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ప్రజావాణిలో వచ్చే సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం లోని ఆడిటోరియంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి, ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడారు. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును నిర్ణీత సమయానికి పరిష్కరించాలని సూచించారు. సోమవారం నాటి ప్రజావాణిలో ప్రజలనుండి మొత్తం 122 దరఖాస్తులు వచ్చాయి. రెవెన్యూ శాఖకు 56, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కు 18, ఉపాధి కల్పన శాఖకు 11,సిరిసిల్ల మున్సిపల్ కు 7, డీఆర్డీఓ, సెస్, సర్వే, ఎంపీడీఓ కొనరావుపేటకు మూడు చొప్పున, విద్యా శాఖ, ఎంపీడీఓ తంగళ్ళపల్లి, గంభీరావుపేట, వేములవా డకు రెండు చొప్పున, కార్మిక శాఖ, జిల్లా సంక్షేమ అధికారి, ఆర్టీసీ సిరిసిల్ల, జిల్లా వైద్యాధికారి, లీడ్ బ్యాంక్ మేనేజర్, జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా వ్యవసాయ అధికారి, ఎంపీడీఓ ఇల్లంతకుంట, వేములవాడ రూరల్, ఎల్లారెడ్డి పేటకు ఒకటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, ఆయా శాఖల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల పంట కొనుగోళ్ల కోసం కదం తొక్కిన బిజెపి

## - జిల్లా వ్యాప్తంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన, వినతి పత్రాల సమర్పణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



రైతుల పంట (వడ్లను) తక్షణం కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి జిల్లా వ్యాప్తంగా అన్ని ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టి, తహసిల్దార్‌లకు వినతిపత్రాలు సమర్పించింది. కరీంనగర్ రూరల్ బిజెపి శాఖ అధ్యక్షులు మాడి శెట్టి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం రోజున కలెక్టరేట్ సముదాయంలోని ఎమ్మార్వో కార్యాలయం వద్ద జరిగిన నిరసన, వినతిపత్ర సమర్పణ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని గొప్పలు చెప్పుకుంటున్న రేవంత్ కాంగ్రెస్ సర్కార్ నెలరోజులైన వడ్లు ఎందుకు కొనుగోలు చేయడం లేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతుల ఉసురుపోసుకుంటుండనీ, ఆరుగాలం కష్టించి రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి, నెల రోజులుగా వడ్ల కల్లాల దగ్గరే కంటికి నిద్ర లేకుండా కావాలి కాస్తుంటే ప్రభుత్వం పంట కొనుగోలు చేయకుండా మొద్దు నిద్రలో ఉందన్నారు. ఇటీవల జిల్లాలోని పలు ప్రాంతాలలో పలు ప్రాంతాల్లో కురిసిన వర్షాలకు పంట కొట్టుకపోయి రైతులు తీవ్రంగా నష్టపోయాన్నారు. ముఖ్యంగా కొనుగోలు కేంద్రాల వద్ద రైతుల బాధలు, కష్టాలు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పట్టడం లేదన్నారు. అలాగేజిల్లాలోని పలు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయలేని దుస్థితిలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నందుకు సిగ్గుపడాలన్నారు. రైతు పంట పండించడానికి కష్టపడాలి, నేడు అమ్ముకోవడానికి కూడా కష్టపడాలనే స్థితిని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలోకి తీసుకువచ్చిందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రైతులను రోడ్డుపై పడేశారన్నారు. అధికారంలోకి రావడానికిరైతుల ఓట్లు కావాలి కానీ, రైతుల వడ్లు పట్టవు అన్నట్టు రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉందన్నారు. ఓట్లు అధికారం కోసం ఊరురా తిరిగిన రేవంత్ రెడ్డి ఇప్పుడు ఎందుకు రైతుల దగ్గరికి ఎందుకు వెళ్లడం లేదు? కనీసం పంట కొనుగోళ్లపై రివ్యూ మీటింగ్ ఎప్పుడైనా చేశారా? ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేకిగా మారి రైతాంగాన్ని గోసపెడుతుందన్నారు. రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదని,వంద కారణాలు చూపించి చాలా మందికి రుణమాఫీ చేయలేదనీ, విధివిధానాలంటూ రైతు భరోసా ఎగ్గొట్టిందని, పంట బోనస్ రూపాయలు 500 పై మాట మార్చిందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను దగా చేసి, రైతుల పొట్ట కొట్టిందన్నారు. పంట కొనుగోలు ప్రభుత్వం చేపట్టకపోవడంతో చాలా మంది రైతులు దళారులకు అమ్ముకునే పరిస్థితి వచ్చిందన్నారు. రైతులకు గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు, ఇచ్చే తెలివి కూడా రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా రైతుల పంట కొనుగోళ్ల విషయంలో మొద్దు నిద్రను వీడి వడ్లను తక్షణం కొనుగోలు చేయాలని, పంటలపై ఎలాంటి ఆంక్షలు, కొర్రీలు పెట్టకుండా మద్దతు ధర తో పాటు రూ.500 బోనస్ ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అనంతరం ఎమ్మార్వో సి.హెచ్.రాజు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్,మాడిశెట్టి సంతోష్ కుమార్ కరీంనగర్ రూరల్ బీజేపీ మండల అధ్యక్షులు,టౌన్ టు కన్వీనర్ గుంజేటి శివకుమార్, కరీంనగర్ జిల్లా మండల బిజెపి నాయకులు పుప్పాల రఘు,పాశం తిరుపతి,తణుకు సాయి కృష్ణ, పురం హరి ,దేవేందర్, జంగలపల్లి కుమార్, శ్రీనివాస్ యువ క్రాంతి, ఆడిచర్ల రాజు,సత్యం,నారాయణ, రమేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, మహిపాల్ రెడ్డి, ప్రవీణ్, సునీల్, సంజీవ్, పునిందర్, రమేష్,వినయ్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ఆటల పోటీల్లో మెరిసిన భగవతి విద్యార్థులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**





మహబూబాబాద్ జిల్లా కేసముద్రం లో జరిగిన SGF రాష్ట్ర స్థాయి ఉషు పోటీలలో భగవతి పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న కె .స్నితిక రాష్ట్ర స్థాయిలో మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకాన్ని, రంగారెడ్డి జిల్లాలో SGF రాష్ట్ర స్థాయి స్విమ్మింగ్ పోటీలలో పాఠశాలకు చెందిన ఎన్.అనీహశ్రీ రాష్ట్ర స్థాయి మూడవ స్థానంలో నిలిచి కాంస్య పతకం సాధించారని పాఠశాలల చైర్మన్ బి. రమణా రావు ఒక ప్రకటనలో తెలిపారు. నిన్నటి వరకు రాష్ట్ర స్థాయిలో జరిగిన ఈ ఆటలలో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరచడం చాలా సంతోషాన్నిచ్చిందని వారు అన్నారు. ఇందుకు సహకరిస్తున్న తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బహుమతులు పొందిన విద్యార్థులను వారు ఘనంగా సన్మానించి, అభినందనలు తెలిపారు. తమ పాఠశాల నుంచి జాతీయ స్థాయికి కూడా విద్యార్థులు పాల్గొనేలా వారికి తర్ఫీదు ఇప్పిస్తామని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు బహుమతి గ్రహీతలను అభినందించారు.

## బ్లడ్ హీరో అవార్డు జాతీయ సేవారత్న పురస్కారం

**సూర్య కరీంనగర్ టౌన్**



ఈరోజు కడపలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ బ్లడ్ డోనార్స్ కన్ఫోరేసాన్స్ మీటింగ్‌లో పాల్గొన్న గాలిపెల్లి కుమార్ అనంతరం ఫెడ రేషన్ ఆఫ్ ఇండియన్ బ్లడ్ డోనార్స్ 2024 అవార్డుల ప్రధానోత్సవం కడపలో కరీంనగర్ జిల్లా కరీంనగర్ మండలం, బొమ్మకల్ సామాజికవేత్త, రక్తదాన సంధానకర్త, ప్రాణదాత గాలిపెల్లి కుమారకు జాతీయ సేవా రత్న- 2024 అవార్డు అందజేశారు. చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే కాకుండా ఇతర జిల్లాలకు రక్తదానం చేయిం చడంలో ముందున్న గాలిపెల్లి కుమార్ ను అవార్డుతో శాలువాతో సత్కరిం చామని తెలిపారు. అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని, అత్యవసర సమయంలో ఒకరు రక్తదానం చేస్తే ముగ్గురిని కాపాడవచ్చునని ప్రాణా పాయ స్థితిలో ఉన్నవారికి యువత ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా ముందు కొచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని వారు పేర్కొన్నారు. సామా జిక వేత్త, రక్తదాన సందానకర్త, ప్రాణదాత గాలిపెల్లి కుమార్‌కు బ్లడ్ హీరో జాతీయ సేవా రత్న 2024 అవార్డు పురస్కారం అందజేస్తున్నట్టు పేర్కొన్నారు.

### కొనుగోలు కేంద్రాల వారిగా

## రైస్ మిల్లులను వెంటనే కేటాయించండి

**- తహసీల్దార్‌ను కోరిన బీజేపీ నాయకులు**

**సూర్య తిమ్మాపూర్**



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల తహసీల్దార్‌కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు జగదీశ్వర చారి మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని తిమ్మాపూర్ బీజేపీ నాయకులు డిమాండ్ చేయడం జరిగిందని వరి కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పిలుపు మేరకు సోమవారం తిమ్మాపూర్ తహసీల్దార్ విజయ్ కుమార్‌కు బీజేపీ నాయకులు వినతి పత్రం ఇచ్చారు. వరి కోతలు మొదలయ్యి నెల రోజులవుతున్నా కూడా ఇంకా కేంద్రాల వారిగా రైస్ మిల్లులను అలాట్ చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యం కనిపిస్తుందని వినతిపత్రం లో పేర్కొన్నారు.కేవలం ఫొటోలకు పోజులిచ్చే వరకు మాత్రమే కేంద్రాలను ప్రారంభం చేసినట్లు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకున్నారని ఆరోపించారు.ఇప్పటికైనా కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి,సరైన మౌలిక వసతులను ఏర్పాటు చేయాలని బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేసారు.జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్,కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు పబ్బ తిరుపతి, ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి,బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కానుగంటి మధుకర్ రెడ్డి,దేవ వినోద్ రెడ్డి, ముంజం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్‌గా కరీంనగర్ వాస్తవ్యులు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ అధ్యర్యంలో కొంపల్లిలోని కాస్ హోటల్ జరిగిన సమావేశంలో సంస్థ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్ కుమార్ చేతుల మీదుగా సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్ గా నోముల సంపత్ గౌడ్ కి నియామక పత్రము ఐడి కార్డు ఇవ్వడం జరిగింది. సంపత్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి నుండి సౌత్ ఇండియా వర్కింగ్ కమిటీ చైర్మన్‌గా నా మీద విశ్వాసం ఉంచి భాద్యతలు అందించిన చైర్మన్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి మామిడాల మనోహర్, సౌత్ ఇండియా చైర్మన్ హన్మ గౌడ్, వైస్ చైర్మన్ తిరుమల్ రావు, తెలంగాణ చైర్మన్ డా.లోయపల్లి నర్సింగ్ రావ్, తెలంగాణ రాష్ట్ర ప్రెసిడెంట్ సేనాపతి, హైదరాబాద్ సిటీ చైర్మన్ మరుపాక సతీష్, సభ్యులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన నూతన డీ ఎంహెచ్ వో

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతిని నూతన డీఎంహెచ్ఓ వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈయన గతంలో వరంగల్ జిల్లాలో డిఎంహెచ్ఓగా పనిచేశారు. ఇక్కడ ఇన్‌చార్జి డీఎంహెచ్‌వోగా పని చేస్తున్న సుజాత హైదరాబాద్ వెళ్ళనున్నారు.

## సీనియర్ ఐఏఎస్ అధికారులతో విచారణ కమిటీ వేయండి

**- జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌కు వినతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



అభివృద్ధి నిధులు కేటాయించాలని కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ మేయర్ యాదగిరి సునీల్ రావు 44వ డివిజన్ కార్పొరేటర్ మెండి శ్రీలత చంద్రశేఖర్‌ను అవమానించిన సంఘటనపై, ప్రజా సమస్యలపై మాట్లాడేందుకు మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పాయ్ తనను చులకన చేస్తూ మాట్లాడిన సంఘటనపై తక్షణమే విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని మాజీ కార్పొరేటర్ మెండి చంద్రశేఖర్ న్యాయవాది జక్కనపల్లి గణేష్‌తో కలిసి జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామచందర్‌కు సోమవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో కలిసి వినతిపత్రం అందించారు. రెండు సంఘటనలలో నిందితులుగా పేర్కొన్న వ్యక్తులు అధికారికంగా పెద్ద ప్రోటోకాల్ కలిగినటువంటి వ్యక్తులు కాబట్టి సీనియర్ ఐఏఎస్ అధికారులతో కూడిన విచారణ కమిటీ చే పారదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి, పారదర్శకంగా విచారణ చేయిస్తారని హామీ ఇచ్చారు. ఆయనతోపాటు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

**- ఎక్సైజ్ ఎస్ ఐ లక్ష్మణ్**

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి పట్టణంలో శ్రీకృష్ణవేణి హై స్కూల్లో మత్తు పదార్థాల వినియోగం, పరిణామాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.పాఠశాల కరస్పాండంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎక్సైజ్ ఎస్ ఐ లక్ష్మణ్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కీలకమైన యువత మాదక ద్రవ్యాల బారినపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మత్తు పదార్థాలు వివిధ రూపాల్లో లభిస్తుండడంతో క్రమంగా వాటికి బానిసలుగా మారి విచక్షణ మరిచి నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు.మాదకద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలని బానిసలుగా మారవద్దని విద్యార్థులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై కె .లక్ష్మణ్, చైల్డ్ వెల్ఫేర్ డిస్టిక్ కో ఆర్డినేటర్ సంపత్, కానిస్టేబుల్ స్వప్న,మిషన్ పరివర్తన కమ్యూనికేటర్ మాలతి, కృష్ణవేణి హై స్కూల్ ఇన్చార్జ్ మేడి శంభయ్య, ప్రిన్సిపాల్ సాంబరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ అధికారికి సన్మానం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ రీజినల్ అకౌంట్ ఆఫీసర్‌గా మనోహర్ రెడ్డి ప్రమోషన్ తీసుకొని విధులు స్వీకఅఆర్యిఇన్నాచిన సందర్భంగా వారికి పలువురు శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.ఎస్సీ ఎస్టీ రీజినల్ కమిటీ తరపున లచ్చిరాం నాయక్, రీజన్ అధ్యక్షుడు దొంత రాజయ్య, రీజినల్ కార్యదర్శి లక్ష్మణ్, రీజినల్ అడ్వైజర్ స్కాడ్ ఇంచార్జ్ ప్రకాష్, రీజనల్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి క్రీడా పోటీలకు అద్విత స్కూల్ విద్యార్థుల ఎంపిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



భగత్ నగర్ అద్విత ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థులు ఈనెల 1 నుండి 2 వ తేదీ వరకు జరిగిన ఎస్.జీఎఫ్ (కరీంనగర జిల్లా ) క్రీడా పోటీలలో టేబుల్ టెన్నిస్ అండర్ 14 విభాగంలో బాలికల విభాగంలో డి సిరివెన్నెల, బాలుర విభాగంలో జె శశాంక్ విశేష ప్రతిభను కనబరిచి జిల్లా స్థాయి ఎస్.జి ఎఫ్ క్రీడా పోటీలకు అర్హతను సాధించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ సౌగాని అనుదీప్ మాట్లాడుతూ పాఠశాలలో క్రీడలకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి మా టేబుల్ టెన్నిస్ ఉపాధ్యాయులు గౌతమ్ రెడ్డితో చక్కని శిక్షణ ఇప్పించామన్నారు. పాఠశాల విద్యార్థులలో విద్య కార్యక్రమాలతోపాటు, దేహదారుఢ్యాన్ని పెంపొందించే అనేకమైన క్రీడా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు సిరివెన్నెల, శశాంక్‌లను అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో అద్విత ఇంటర్నేషనల్ పాఠశాల డైరెక్టర్ సౌగాని అనుదీప్, ప్రిన్సిపాల్, పి.ఇ.టి లు, విద్యార్థులుపాల్గొన్నారు.

# రుణమాఫీ అయ్యేలా చర్యల చేపట్టాలి

## - రాష్ట్ర వ్యవసాయ కమిషనర్‌కు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

**సూర్య, జగిత్యాల టౌన్**



రుణమాఫీ జరుగని రైతులకు రుణమాఫీ అయ్యేలా చర్యల చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్‌కు కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రుణ విముక్తులను చేయాలనే సంకల్పంతో రెండు లక్షల వరకు పంట రుణమాఫీ చేసినప్పటికి క్షేత్రస్థాయిలో అర్హులైన రైతులకు సైతం రుణమాఫీ కావడం లేదని రైతులు ఆందోళన చెందిన నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని, అర్హులైనప్పటికి రుణమాఫీ జరుగని రైతుల కోసం ప్రత్యేకంగా జాబితా రూపొందించి, ఆయా బ్యాంకుల పరిధిలోని రైతులకు రుణమాఫీ చేసే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందేనని అన్నారు. రాయికల్ మండలం మైతాపూర్, కోరుట్ల కోరుట్ల మండలం పైడిమడుగు, మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలోని కెనరా బ్యాంకులో పంట రుణాలు పొందిన రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ జరగలేదని రైతులు తన దృష్టికి తీసుకువచ్చారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. ప్రతి సంవత్సరం పంట రుణాలు రెన్యూవల్ చేసుకుంటున్నప్పటికి పంట రుణాలు మాఫీ కాలేదని రైతులు ఆందోళన చెందుతున్నారని ఆయన ముఖ్యమంత్రికి రాసిన లేఖలో వివరించారు. బ్యాంకు అధికారుల తప్పిదంతో అర్హులైన రైతులు పంట రుణాలు మాఫీ పొందలేకపోయారని, పంట రుణమాఫీ పోర్టల్లో పరిశీలించగా, అర్హులైన రైతుల జాబితాను బ్యాంకు అధికారులు పంపలేదని తెలిసిందన్నారు. మొగిలిపేటలోని కెనరా బ్యాంకు పరిధిలోని రైతులు పంట రుణాలకు అర్హులని బ్యాంకు మేనేజర్ సైతం ధృవీకరించిన విషయాన్ని పరిగణలోకి తీసుకుంటూ, విచారణ చేపట్టి, అర్హులైన రైతులకు పంట రుణాలు మాఫీ జరిగే విధంగా తగు ఆదేశాలు జారీ చేయడంతోపాటు బ్యాంకు అధికారుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు లేఖలో సూచించారు. అంతేకాకుండా ఎమ్మెల్సీ సంబంధిత లేఖ కాపీని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ కూడా అందజేశారు.

## అన్నదాతలకు ఇబ్బందులు కలిగిస్తే ఉద్యమిస్తాం

**- టిఆర్ఎస్ నేత రాజేష్**

**సూర్య, కోరుట్ల రూరల్**



మండలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దాడిశెట్టి రాజేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ మోసపూరిత వాగ్దానాలను ఇచ్చి గద్దెనెక్కి అన్నదాతలను అనేక ఇబ్బందులకు గురి చేస్తుందని ఆరోపించారు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను నెల రోజుల క్రింద ప్రారంభించిన ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క ధాన్యం గింజలు కూడా కొనుగోలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు ఈ పది నెలల కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అన్నదాతల కు అనేక కష్టాలు వచ్చాయన్నారు. రుణమాఫీ, రైతు బంధు సక్రమంగా అందించకుండా మాయ మాటలు చెబుతూ రేవంత్ రెడ్డి సర్కార్ కాలం వెళ్లదీస్తుందని అన్నారు ముఖ్యమంత్రి ఒక మాట, మంత్రులు మరో మాట చెప్పుతూ ప్రజలను మాటల గారడీతో ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు వరి ధాన్యానికి బోనస్ ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం బోనస్ను దేవుడు ఎరుగు కానీ, పండించిన పంటను కొనుగోలు చేయకుండా రోజులు గడుపుతున్నారన్నారు. కొనుగోలు కేంద్రాల్లో అన్నదాతలు వరి ధాన్యాన్ని పోసి నెల రోజులు గడుస్తున్న ఏ అధికారి పట్టించుకున్న పాపాన పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ ప్రజా సమస్యల పరిష్కారం కోసం అన్నదాతల అభివృద్ధి కోసం ఉద్యమిస్తుందని తెలిపారు ఇకనైనా కాంగ్రెస్ ప్రభుత్వం కళ్ళు తెరిచి అన్నదాతలకు ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేసి, ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతుల పంటను తక్షణం కొనుగోలు చేయాలి

**- వడ్లకు క్వింటాలుకు మద్దతు ధరతో పాటు బోనస్ రూ.500 ఇవ్వాలి**

**- బిజెపి నాయకులు**

**సూర్య, మల్యాల**



గ్రామాల్లో రైతులు వరిధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బిజెపి మండల నాయ కులు డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి నాయకులు తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ మునేందర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో వరి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారని అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలను పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యాన్ని ఎలాంటి షరతులు లేకుం డా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రావడానికి తమ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దొడ్డు రకం వరి ధాన్యానికి 500 బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బింగి వేణు, బోట్ల ప్రసాద్, ఎంపీటీసీ సంఘని రవి, బిజెపి నాయకులు గాజుల మల్లేశం, నలుగొండ సురేష్, బొబ్బి వెంకట స్వామి యాదవ్, కొక్కెర మల్లేష్ యాదవ్, అవదుర్తి రమ, లక్ష్మారెడ్డి, రాచర్ల రాములు, జనగం రాములు, ముకుంద గంగాధర్, కొణిదెల రాజన్న, లక్ష్మారెడ్డి,. గడ్డం చిన్న మల్లేశం, సంకుర్తి తిరుపతి, సామ మైపాల్ రెడ్డి, చిలువేని నవీన్, పొన్న మల్లేశం గౌడ్, రుత్త కిషన్ బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెనూ పాటించని వార్డెన్‌లపై చర్యలు తీసుకోవాలి

**- ఏఐఎస్ఎఫ్ రూరల్ మండల కార్యదర్శి నితిన్ మచ్చ**

**సూర్య, జగిత్యాల**



జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టల్లో మెనూ ప్రకారం భోజనం అందించని వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రూరల్ మండల కార్యదర్శి నితిన్ మచ్చ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్ బి సత్య ప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ వార్డెన్లు స్థానికంగా ఉండాలన్న నిబంధన ఉన్న పలువురు ఉండడం లేదన్నారు. కూరగాయలు వంట సామాగ్రి సంబంధించి నాణ్యత లోపిస్తున్నాయి, విద్యార్థులకు సంబంధించి సొంత భవనాలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. బీసీ గర్ల్స్ హాస్టల్లో 200 పైన విద్యార్థులు హాస్టల్ విద్యను అభ్యసిస్తున్నారు. సరైన టాయిలెట్స్ లేవు మరొక హాస్టల్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా పోలీసు వారు హెడ్ కోటర్ సంబంధించి బిల్డింగు ఎస్టీ హాస్టల్‌కు సంబంధించింది దాన్ని తక్షణమే ఖాళీ చేయించాలని డిమాండ్ చేశారు. ఎస్టి ప్రీమెట్రిక్ పోస్టు మెట్రిక్ విద్యార్థులు ఒకే భవనంలో ఉంటున్నారు, ఎస్సీ వన్ టు ప్రీ మెట్రిక్ విద్యార్థులు కూడా ఒకే భవనంలో ఉంటున్నారు. చలికాలం ప్రారంభమైంది విద్యార్థులకు అందిచాల్సిన దుప్పట్లు వంటి సామాగ్రిని తక్షణమే అందించాలన్నారు. అదే విధంగా జగిత్యాల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ (బాలికల) కళాశాలలో విద్యార్థులకు సరిపడా గదులు లేవు శిథిలావస్థలో ఉన్నాయి, అధికారులు తక్షణమే స్పందించి పై సమస్యలు పరిష్కారానికి కార్యచరణ రూపొందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించగలరని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల సహాయ కార్యదర్శి తోట రాజేష్, ప్రణయ్, అరుణ్ కుమార్, నరేష్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచుల పెండింగ్ బిల్లులు అడిగితే అరెస్టులా

**సూర్య, కోరుట్ల రూరల్**



మండలంలోని గ్రామా కృషిల సర్పంచులు పూర్తి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన పెండింగ్ బిల్లులు అడిగితే రేవంత్ సర్కార్ అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదని బిఆర్ఎస్ మండల అధ్యక్షులు, సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచులకు రావలసిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ జూబ్లీహిల్స్ పెద్దమ్మ దేవాలయం ఆవరణలో సోమవారం నిరసన దీక్షకు సర్పంచులు వెళతారనే భయంతో ముందస్తు అరెస్టులు చేయడం అవివేకం అని రాజేష్ ధ్వజమెత్తారు. సర్పంచుల న్యాయమైన పెండింగ్ బిల్లులు చెల్లించకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చెపడతామని హెచ్చరించారు సర్పంచులకు బిల్లులు చెల్లించకుండా కాల యాపన చేస్తూ ఆర్థికంగా నష్టపోవాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ప్రజలు గుణపాఠం చెబుతారని రాజేష్ హెచ్చరించారు. అరెస్టయిన వారిలో కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి, పిడుగు సంధయ్య,వనతడుపుల అంజయ్య, చెప్యాల నర్సయ్య,దుంపల రాజనర్సయ్య,నూతిపెల్లి ముత్తయ్య, పాల్గొన్నారు.

## పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల మంజూరుకు నూతన మార్గదర్శకాలు

**సూర్య, జగిత్యాల**

తెలంగాణ ప్రభుత్వం 2024-25 విద్యా సంవత్సరానికిగాను ఎస్సి విద్యార్థుల పోస్ట్ మెట్రిక్ స్కాలర్ షిప్‌ల ధరఖాస్తులకు, మంజూరుకు నూతన మార్గదర్శకాలు జారీ చేసిందని జగిత్యాల జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కే రాజ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్కాలర్ షిప్‌ల కోసం ధరఖాస్తు చేసుకునేవారు డెమో అథెంటికేషన్, బయో మెట్రిక్ అథెంటికేషన్, రిజిస్ట్రేషన్ మీ సేవలో ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ మూడు దశల్లో ఉంటుందని వివరించారు. సంబంధిత కళాశాలల ప్రిన్సిపాల్‌లు విద్యార్థులు స్కాలర్ షిప్‌ల కోసం ధరఖాస్తు చేసుకునేలా చుడాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 533 మంది విద్యార్థులు మాత్రమే ఆన్‌లైన్ ధరఖాస్తులు సమర్పించారన్నారు. జిల్లాలోని మిగతా ఎస్సి విద్యార్థులు ఈ నెల 10లోపు ధరఖాస్తు చేసుకోవాలని వివరించారు. పూర్తి వివరాలకు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కార్యాలయం, సమీకృత కార్యాలయాల సముదాయంలోని రూం నంబర్ 127లో సంప్రదించాలన్నారు.

## కొనుగోలు కేంద్రాలు పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య, పెగడపల్లి**



మండల కేంద్రంతో పాటు ఐతిపల్లి గ్రామములో సహకార సంఘం, ఐకెపి సంఘ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్య కొనుగోలు కేంద్రాలను సోమవారం జగిత్యాల జిల్లా అదన కలెక్టర్ బి ఎస్ లతా పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఇబ్బంది కలగకుండా, తూకంలో ఎలాంటి అవకతవకాలకు పాల్పడరాదని, ప్రభుత్వ నిబంధన మేరకే తూకం చేయాలని కాదని ఎవరైనా అతిక్రమిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ జితేందర్ రెడ్డి, డి ఎం జితేంద్రప్రసాద్, తహసిల్దార్ బి రవీందర్, ఏపిఎం సమత, సీఈవో గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్

**సూర్య, జగిత్యాల అర్బన్**



జగిత్యాల జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన సీనియర్ న్యాయవాది చీటి రామకృష్ణ రావు సోమవా రం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిపి రామకృష్ణ రావు ఎస్పీ అశోక్ కుమార్‌కు మొక్కను అందించగా శుభాకాంక్షలు తెలిపారు.

## రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన మాదాపూర్ విద్యార్థిని రసజ్ఞ

**సూర్య, కోరుట్ల రూరల్**



కరీంనగర్లో నిర్వహించిన జోనల్ స్థాయి క్రీడాకారుల ఎంపికలు కోరుట్ల మండలం మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని రసజ్ఞ హాయ్ జంపింగ్ లో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక అయింది మాదాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కంటాల నవీన్ వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ పాఠశాల ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని విద్యార్థినిలువిద్యార్థిని రసజ్ఞను అభినందించారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# ప్రైవేటు టీచర్లకు 2 లక్షల ఆరోగ్య బీమా

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి

**సూర్య గోదావరిఖని**

రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు తన సొంత నిధులతో 2లక్షల బీమా సౌకర్యాన్ని కల్పిస్తున్నట్లు పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి వెల్లడించారు. సోమవారం గోదావరిఖని పట్టణంలో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా ప్రచారం నిర్వహించారు. తనకు మద్దతు తెలిపాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో పనిచేస్తున్న టీచర్లకు ఉద్యోగ భద్రత తో పాటు వారికి హెల్త్ కార్డుల మంజూరు కై కృషి చేస్తానని అన్నారు.ప్రైవేట్ టీచర్ల సంక్షేమం కోసం తన సొంత నిధులతో రెండు లక్షల ఆరో



గ్య భీమా సౌకర్యం కల్పించివారికి అండగా ఉంటానని అన్నారు.ప్రైవేటు పాఠశాలలకు అనుమతులు ఇచ్చే సమయంలో కఠినతరమైన నిబంధనలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఫైర్ సేఫ్టీ,క్రీడా మైదానాలు, నీటి వసతుల తదితర అంశాలను ప్రభుత్వం పరంగా అందించేందుకు కృషి చేస్తారని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులకు కనీస వేతనం చట్టంను మినిమమ్ బేసిక్ శాలరీ(MBS)అమలు జరిగే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తామని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలను విడుదలకు సహకరిస్తానని హామీ ఇచ్చారు.రాబోయే పట్టబ ద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలనికోరారు. ప్రతి ఒక్క పట్టభద్రుడు నవంబర్ 6లోపు తమ యొక్క ఓటు నమోదును చేసుకోవాలని పిలుపునిచ్చారు. మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటరు నమోదు కార్యక్రమం చేపడుతున్నామని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

### తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా గుడ్ల సంపత్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



తెలంగాణ చేనేత ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులుగా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం గ్రామానికి చెందిన గుడ్ల సంపత్ ను నియమించినట్లు ఆ శాఖ రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గంగారం గ్రామానికి చెందిన సంపత్ గ్రామ ఉపసర్పంచ్ గా, పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా సమాజ సేవలో ముందుండే నిస్వార్థ నాయకుడు సంపత్‌ను నియమించినట్లు రాపోల్ మోహన్ తెలిపారు. ఈ నియామకం పదవీకాలం రెండు సంవత్సరాలు ఉంటుందని తెలిపారు.ఈ సందర్భంగా సంపత్ మాట్లాడుతూ పద్మశాలి చైతన్యం కోసం, చేనేత కార్మికుల సంక్షేమం కోసం ముందుండి కృషి చేస్తానన్నారు. తనపై నమ్మకముతో జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు రాష్ట్ర కమిటీకి, జిల్లా నాయకులకు, సహకరించిన మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సంపత్ ఎంపిక పట్ల కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఆయా గ్రామాల పద్మశాలి సంఘం సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

### మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంతో నూతన ఉత్తేజం

- ఇదే స్ఫూర్తి తో ఏకతాటిపై కలిసుందాం
- కాపు నేతలు మహేందర్, సంజీవ్, మోహన్

**సూర్య-పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి కేంద్రంలో నిర్వహించిన మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం ద్వారా తమ ఐక్యత చాటి చెప్పినట్లు, ఇదే స్ఫూర్తితో రాష్ట్రమంతా కాపులు కలిసికట్టుగా ఉండాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కన్వీనర్ చింత పండు మహేందర్ పటేల్, కాపు యువత రాష్ట్ర అధ్యక్షులు బండి సంజీవ్ పటేల్, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఇమ్మిడిశెట్టి మోహన్ అన్నారు. పెద్దపల్లి మండలం రాగినేడులో సోమవారం మీడియాతో మాట్లాడారు. ఆత్మీయ సమ్మేళనంతో రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపులు ఐక్యతతో కలిసి మెలిసి ఉన్నారని సందేశం ఇచ్చామని అభిప్రాయపడ్డారు. మున్నూరు కాపుల హక్కులు సాధించుకోవడానికి ఏకతాటిపైకి రావాలని పిలుపునిచ్చారు. ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేసిన ప్రతి ఒక్క కుల బాంధవులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర సోషల్ మీడియా ఎర్రం సంజీవ్ పటేల్, జిల్లా అధ్యక్షుడు అనుమాల మహేష్ పటేల్, తొగరి సురేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ డి.వేణు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు జిల్లా అధికారులను ఆదేశించారు.సోమవారం ప్రజా వాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వేణు మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చే అర్జీలను అధికారులు పరిశీలించి సత్వరమే పరిష్కరించే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### వేద పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన మంథని విద్యార్థులు

**సూర్య మంథని**



మంథని పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీమంత్రకూట సీతారామ గౌతమేశ్వర వేద పాటశాల నుంచి తేది: 24-10-2024 నుండి 27-10-2024 వరకు ఖమ్మంలో నిర్వహించిన వేద పరీక్షల్లో మంథని వేద పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. శ్రీ జనార్దనానంద స్వామి ట్రస్ట్ ద్వారా ఖమ్మం పట్టణంలో జరిగిన 24వ తెలంగాణా వేద విద్వన్మహా సభల్లో బ్రహ్మశ్రీ ఒజ్జల గణేష్ అవధానిగారి బోధనలో విద్యార్జన చేయుచున్న నలుగురు విద్యార్థులు పాల్గొని, అక్కడ జరిగిన వేద పరీక్షల్లో పాల్గొని ప్రతిభ కనబరచినారు. ప్రతిభ కనబరిచిన మంథని విద్యార్థులు నలుగురికి "ప్రశంసా పత్రములతో బాటు ప్రోత్సాహక బహుమతిగా నగదు" కూడా అందజేశారు. మంథని నుండి మొదటి సారిగా వేద సభల్లో పాల్గొని వేద పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన వేద విద్యార్థులను శ్రీ సీతారామ సేవా సదన్ అధ్యక్షులు కె.వి.ఎల్.ఎన్ హరిబాబు, ఉపాధ్యక్షులు కె.శ్రీనివాస్, కార్యదర్శి డి.గణపతి, సంయుక్త కార్యదర్శి పి.ప్రహ్లాద్, కోశాధికారి ఎస్.అంబరీష్ రావు, ఉపాధ్యాయులు ఒజ్జల గణేష్ అవధాని మరియు సత్యనారాయణ మూర్తి అభినందించారు.

### విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు

**సూర్య-పెద్దపల్లి రూరల్**




రామగుండం సి.పి ఆదేశాల మేరకు మండలంలోని అప్పన్నపేటలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థలకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం మెంబర్ స్నేహలత మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయాలని తెలిపారు. ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీం సిబ్బంది సురేష్ మరియు హెడ్ మాస్టర్ పురుషోత్తం, ఉపాధ్యాయురాలు విజయరాణి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### కలెక్టర్‌కు వినతి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలంలోని బొంపల్లి గ్రామపంచాయతీ పరిధి లోని మేరపల్లి గ్రామంలో చౌకదారుల దుకాణం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ వినతి పత్రం అందజేశారు. మేరపల్లిలో సుమారుగా 1500 జనాభా, 1000 ఓటర్స్ 300 పైచిలుకు రేషన్ కార్డులు కలవు కానీ మాకు పల్లెలో చౌకదారుల దుకాణం లేని కారణంగా ప్రజలు వ్యవసాయ పనులు ఉన్న సమయాలలో బొంపల్లి గ్రామానికి పోయి రేషన్ బియ్యం తీసుకోవచడానికి ముసలి వాళ్లు, ఆడవాళ్ల మరియు అంగవైకల్యం కలవారు ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు తెలిపారు. చౌక ధరల దుకాణం మంజూరు చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో దాడి సంతోష్, కొమ్మ కరుణాకర్ పంబాల చంద్రమౌళి, శేఖర్ పలువురు పాల్గొన్నారు.

### తాలు, మట్టి పేల్లలు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలి

- వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ

**సూర్య, సెంటినరీ కాలనీ**



తాలు, చెత్త చెదారం, లేకుండా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి బోనస్ పొందాలని మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ అన్నారు. ఆయన సోమవారం పలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులు వరి ధాన్యంలో తేమ శాతం 17 ఉండే విధంగా చెత్త, తాలు, మట్టి పేల్లలు రాళ్లు, పాడైన పోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం, పూర్తిగా తయారు కానీ ధాన్యం, ముడుచుకుపోయిన ధాన్యం, తక్కువ రకంగా చూసుకోవాలని రామకృష్ణ రైతులకు సూచించారు. నిబంధనల ప్రకారం రైతుకు బోనస్ వస్తుందని పేర్కొన్నారు. కావున ప్రభుత్వం బోనస్ ఇచ్చేందుకు విధివిధానాలను రూపొందించిందని దాన్ని పాటించిన రైతులకు మాత్రమే బోనస్ వస్తుందని పేర్కొన్నారు. ప్రతి రైతు వరి ధాన్యాన్ని అన్ని విధాల సరిచూసుకొని తీసుకురావాలని కోరారు.

### హైదరాబాద్ సమావేశంకు మీ సేవ నిర్వాహకులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మీ సేవ సమస్యలపై ఆర్టీసీ భవన్ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి పెద్దపల్లి మండల మీసేవ సంఘం నిర్వాహకులు హైదరాబాద్ సమావేశానికి బయలుదేరారు. వారిలో రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి నగునూరి శ్రీనివాస్, పెద్దపల్లి మండలం అధ్యక్షులు మిట్టపల్లి శ్రీనివాస్, కన్నం తిరుపతి, నాగుల మల్లేశం, బంక భూమేష్, కుమ్మరి అజయ్, సురేష్,ఖదీర్, రామకృష్ణ, మోబిన్, యాంసాని నవీన్, సొల్లూరి రాజేందర్,మహేందర్,రాజు, స్వామీ, గన్నబోయిన సాగర్, సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

### నవంబర్ 6న జాబ్ మేళా

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కొరకు ఈనెల 6 బుధవారం పెద్దపల్లి సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలోని రూమ్ నెంబర్ 225నందు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతిరావు తెలిపారు. హైదరాబాద్‌లోని కేఎల్ టెక్నికల్ సర్వీసెస్‌లో ఖాళీగా ఉన్న 50 వెర్ హౌస్ అసిస్టెంట్, ఇతర పోస్టుల ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి ఉత్తీర్ణులై 18 నుంచి 20 సంవత్సరాలలోపు వారు అర్హులని నెలకు వేతనం 16 వేల వరకు ఉంటుందని తెలిపారు. ఆసక్తి గలవారు నవంబర్ 6న ఉదయం 11 గంటలకు సర్టిఫికెట్స్ జిరాక్స్‌లతో వచ్చి పేరు నమోదు చేసుకోవాలని మరిన్ని వివరాలకు 7093172221 8985336947, 8121262441 నందు సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి తెలిపారు.

### మంత్రిని కలిసిన మీసేవ నిర్వాహకులు

**సూర్య-పెద్దపల్లి రూరల్**




తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబును హైదరాబాదులో సోమవారం పెద్దపెల్లి మండల మీసేవ పెద్దపల్లి మండల అధ్యక్షుడు మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నిర్వాహకులు మంత్రిని కలిసి 14వ మీసేవ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీసేవ సమస్యలను పరిష్కరించాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

**- రైతులు పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**- సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**

**సూర్య, కోనరావుపేట**



రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని, రైతులు సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన పత్తి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.సోమవారం కోనరావుపేట మండలం సుద్దాల లో కావేరి జిన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతులు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని అన్నారు.రైతులు తమ పండించిన పంటలను ప్రభుత్వం తరఫున ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్దే అమ్మాలని సూచించారు. 1 క్వింటా లు పత్తిని రూపాయి 7521 లతో కొనుగోలు చేస్తోందని తెలిపారు. తేమ 12 శాతం కంటే ఎక్కువ మించకుండా చూసుకోవాలన్నారు.అలాగే 8 నుంచి 12 శాతం లోపు ఉన్న పత్తికి 7,200 నుంచి 7,445 మద్దతు ధరగా సీసీఐ నిర్ణయం చిందని తెలిపారు. దీంతో రైతులకు తూకం విష యంలో అలాగే డబ్బుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు.రైతులు తమ పంటను అమ్మేటప్పుడు తప్పని సరిగా ఆధార్ కార్డు,నిత్యం వాడుకలో ఉన్న బ్యాంకు పాస్ బుక్ వెంట తీసుకోని రావాలని సూచించా రు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరు స్తుందని,ప్రజా ప్రభుత్వంలో రైతులకు అన్ని రకాలుగా అభివృద్ధి పరచడం తమ లక్ష్యమ న్నారు.సీఎం రేవంత్ రెడ్డి,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే 200 పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని సేకరిస్తున్నామని పేర్కొన్నారు. ధాన్యాన్ని సేకరించి అపెరల్ పార్క్ లోని గోదాం లలో నిల్వ ఉంచుతామని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. సాంకేతిక సమస్యలతో రుణమాఫీ నిలిచిపోయిన రైతులకు త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని అన్నారు.రైతు భరోసా కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నామని తెలిపారు. రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సీజన్ ముగిసిన తర్వాత రైతుల పొలాలలోని మట్టి పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా విత్తనాలు ఎంపిక, ఎరువుల వాడకం త్వరలో చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, తహశీల్దార్ విజయ్ ప్రకాష్ రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు చేపూరి గంగాధర్, జిల్లా కార్యదర్శి లు కచ్చకాయల ఎల్లయ్య, గొట్టె రుక్మిణి, ప్రభాకర్, ప్యాక్స్ వైస్ చైర్మన్లు అనుపాటి భూమిరెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్ నాగిరెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, నాయకులు నాయిని ప్రభాకర్ రెడ్డి, వీరవేని తిరుపతి యాదవ్, సుగూరి గణేష్, బుర్ర రమేష్ గౌడ్, భాదవేని బాలరాజు, సాసర్ల రాజు,కర్రోళ్ల భాస్కర్, వంగపెల్లి శోభన్, నాగభూషణం, చందనగిరి గోపాల్, సదానందం, అజీమ్, అతికం శ్రీనివాస్ గౌడ్, రవీందర్ రెడ్డి,పాకాల వినయ్ గౌడ్,కార్తీక్ గౌడ్, పాల్గొన్నారు.

## కళా రంగంలో అవార్డు అందుకున్న గోపాల్ రావు

**సూర్య, హుజురాబాద్**



గత 55 సంవత్సరాలుగా కళారంగానికి విశిష్ట సేవలు అందించిన హుజురా బాద్‌కు చెందిన విష్ణు దాసు గోపాల్ రావుకు జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ అవార్డును అందజేశారు. ఆది వారం రాత్రి జిల్లా కేంద్రంలో జరిగిన ఓ సాంస్కృతిక కార్యక్రమంలో గోపాల్ రావుకి అవార్డును అందజేశారు. అప్రిసియేషన్ సర్టిఫికెట్ కల్చరల్ రికార్డ్ ఇంటర్నేషనల్ ను గోపాల్ రావు పొందడం పట్ల కళాకారులు సెల్వజీ ప్రవీణ్ సంధ్య, జి. కృపాదానం, మురళి, మధు, నాందేవ్, ఉమ్మడి జిల్లా కళాకారులు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ తాను ఐదు దశాబ్దాలకు పైగా కళా రంగంలో పనిచేస్తు న్నానని, అనేక ప్రపంచ రికార్డులు, అవార్డులు పొందాలని సినీ రంగస్థలం, సాహిత్య రంగంలో అనేక పేరు, ప్రఖ్యాతలు పొందాలని, అవార్డు రావడం తనకు ఆనందాన్ని ఇచ్చిందని అన్నారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- సింగిల్ విండో చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి**

**సూర్య, వీణవంక**



రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్ర యించి మద్దతు ధర పొందాలని సింగిల్ విండో చైర్మన్ మావురపు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. సోమవా రం ఆయన మండలంలోని గంగారం, ఎలబాక, చల్లూరు, ఘన్ముకుల, బొంతుపల్లి, రెడ్డిపల్లి తదితర గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2320, కామన్ రకానికి రూ.2300, సన్న ధాన్యంకు అదనంగా రూ. 500 బోనస్ చెల్లించడం జరుగుతుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో మాజీ చైర్మన్ మాడ సాధవరెడ్డి, మాజీ సర్పంచులు పుల్లూరి కుమార్, తిరుపతి రెడ్డి, సీఈవో ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు శ్యాంసుందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## దళారులు రైతులను మోసం చేసి తక్కువ ధరకు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

**-ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



మండలంలోని రుక్మాపూర్ గ్రామంలో శివ శివాని కాటన్ జిన్నింగ్ మిల్లులో సీసీఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పత్తి కొనుగోలు కేంద్రాన్ని అధికారులు, స్థానిక నాయకులతో కలిసి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ప్రారంభించారు.అనంతరం చాకుంటలో ప్యాక్స్,వెదురుగట్టలో డీసీఎంస్ ద్వారా రైతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వరంగ సంస్థ అయిన సిసిఐకి నాణ్యమైన పత్తి తీసుకొచ్చి మొదటి రకం ధరను పొందాలన్నారు. అనుమతులు లేకుండా ప్రైవేటు వ్యక్తులు ఎవరైనా తక్కువ ధరలకు కొంటూ రైతులను మోసం చేయాలని చూస్తే మాత్రం చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్య క్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కిసాన్ సెల్ కన్వీనర్ పురం రాజేశం, పెరుమాళ్ళ గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మునిగాల సుధాకర్, మావూరపు రాములు, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి జూడో చాంపియన్ షిప్ పోటీలలో సాధన స్కూల్ విద్యార్థులకు పతకాలు

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**




ఇటీవల వరంగల్ జిల్లాలో అక్టోబర్ 28 నుండి 30 వరకు తెలంగాణ పాఠశాలల క్రీడా సమాఖ్య ఆధ్వ ర్యంలో జరిగిన 68వ ఎస్ జి ఎఫ్ అండర్-17 రాష్ట్రస్థాయి జూడో ఛాంపియన్ షిప్ పోటీలలో స్థానిక కరీంనగర్ జ్యోతి నగర్ లోని సాధన స్కూల్ ఆఫ్ ఎక్సెలెన్స్ పదవ తరగతి విద్యార్థులు వ్యక్తిగత - 90 కేజీల విభాగంలో ఎస్ .శ్రీహర్ష, ०90 కేజీల విభాగంలో ఎస్.సుజల్ ప్రీతం చారి అత్యంత ప్రతిభ కనబరిచి వెండి పతకాలు సాధించారని పాఠశాల చైర్మన్ సిహెచ్. శ్రీనివాసరావు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను, వ్యాయామ ఉపాధ్యాయుడు గోలి నరేందర్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పతకాలు సాధించిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ సిహెచ్. శ్రీనివాసరావు, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ బి. వేణుగోపాల్, అర్బన్ సెక్రటరీ ఏ.శంకరయ్య, పాఠశాల ప్రిన్సిపల్ వి.కుమారస్వామి హెచ్ఎం ఆర్. ధనలక్ష్మి, పిఈటి గోలి నరేందర్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లితండ్రులు అభినందించారు.

## ట్రాక్టర్ల బ్యాటరీల చోరీ

**సూర్య, గన్నేరువరం**



మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామంలో 14 ట్రాక్టర్లకు చెందిన ఐదు బ్యాటరీలు 14 హైడ్రాలిక్ పట్టీలు చోరీకి గురైనట్లు ఎస్సై తాండ్ర నరేష్ తెలిపారు. కొండాపూర్ గ్రామం నుంచి చీమలకుంట పల్లె గ్రామానికి వెళ్లే రహదారి ప్రక్కన ట్రాక్టర్ యజమానులు వాటిని ఆదివారం నిలిపి పెట్టారు. సోమవారం ఉదయం ట్రాక్టర్ల వద్దకు వెళ్లి చూసేసరికి బ్యాటరీలు పట్టీలు చోరీకి గురైనట్లు గుర్తించామని ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు సత్తయ్య సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం చల్లూరు గ్రామా నికి చెందిన ఎదులాపురం వెంకటేశ్వర్లు (46) గత నెల 28 న గుండెపోటుతో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి సభ్యులందరూ కలిసి మృతుడి కుటుంబానికి 50 కిలోల బియ్యం అందజేసి వారి కుటుం బాన్ని పరామర్శించారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వర్లు ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ సందర్భంగా అమ్మ ఫౌండే షన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక, అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ నిరుపేద కుటుంబానికి చెందిన వెంకటేశ్వర్లు కుటుంబానికి అందరూ ఆర్థికంగా సహాయం చేసి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక, అధ్యక్షులు గోనె ల సమ్మన్న ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి ముద్దసాని శ్రీనివాస్, సభ్యులు గంధం సుమన్, చల్లూరు మాజీ ఎంపిటిసి తాండ్ర శంకర్, తాండ్ర లక్ష్మణ్, గద్దం కుమారస్వామి, దరిపెల్లి మురళి, పల్లెర్ల కిరణ్, షాబోద్దీన్, పల్లపు ఆంజనేయులు, గంజి వాసుదేవ్, రాయణవేణి చంద్రయ్య, కలీం, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకై శిక్షణ

**సూర్య, ఇల్లందకుంట**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న సమగ్ర ఇంటి ంటి కుటుంబ సర్వే కోసం ఇల్లందకుంట రైతు వేదికలో సోమవారం శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు, పంచా యతీ కార్యదర్శులకు, అంగన్వాడి టీచర్లకు సమగ్ర సర్వేపై అవగాహన కల్పించడంతోపాటు ప్రతి గ్రామంలో సర్వేను ఎలా నిర్వహించాలో క్లుప్తంగా వివరించారు. ఈనెల 6 నుండి గ్రామాల్లో సర్వేను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పుల్లయ్య, తహసిల్దార్ రాణి, ఎంపీ ఓ రాజేశ్వరరావు, ఎంఈఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పారమిత పాఠశాల విద్యార్థుల క్షేత్ర సందర్శన

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**




పారమిత ఉన్నత పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థులు సోమవారం సిద్దిపేటలోని కోమటిచెరువు, తీగల వంతెన, ఉద్యాన వన్నాన్ని సందర్శించడానికి క్షేత్ర పర్యటనకు వెళ్లడం జరిగింది. విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా ప్రకృతిలోని సాగు భూమిని, పరిశీలించారు. ఉద్యాన వనంలో రకరకాల వృక్షాలను, చెరువులో నివసించే జీవరాసులను గూర్చి తెలుసుకున్నారు. ఇంటర్ డిసిప్లినరీ లర్నింగ్ (IDL) లో భాగంగా నేర్చుకున్న అవగాహన చేసుకున్న, సంగ్రహించిన సమాచారాన్ని అన్ని విషయములకు అనగా సబ్జెక్టులకు కలిపి ఎలా నేర్చుకోవాలనే విధానం లో భాగంగా ఈ క్షేత్ర పర్యటనకు వెళ్ళడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రశాంత్ తెలిపారు.క్షేత్ర పర్యటనలో 2వ, 3వ తరగతి విద్యార్థులు అమూల్యమైన నటువంటి విషయాలను గ్రహించినందుకు పారమిత పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాద్ రావు అభినందించారు. ఇలాంటి పర్యటనలు పిల్లల పాఠ్య అవగాహనకు ఎంతగానో దోహదపడుతాయని తెలిపారు.ఈ క్షేత్ర పర్యటనలో భాగంగా సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## బిజెపి నాయకుల విమర్శలు సరికావు

**సూర్య, హుజురాబాద్**



కాంగ్రెస్ ప్రభుత్వం పై బిజెపి నాయకులు చేస్తున్న విమర్శలు సరికావని కాంగ్రెస్ సీనియర్ నాయ కులు, మాజీ అధికార ప్రతినిధి సొల్లు బాబు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలలో చాలా వాటిని పూర్తి చేశారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, 500 కే సిలిండర్, రైతులకు రుణమాఫీ, ఆరోగ్యశ్రీ నీ 10 లక్షలకు పెంచడం లాంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. సర్పంచులకు బిల్లులు రాకపోవడం కాంగ్రెస్ తప్పిదం కాదని, అది గత ప్రభుత్వం వల్లనే జరిగిందని అన్నారు. ఇప్పటికైనా బిజెపి నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై అనవసర విమర్శలు మానుకోవాలని,



సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

మంగళవారం 5 నవంబర్ 2024




# గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

**- పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలి**

**- గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**సూర్య గంభీరావుపేట**

గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా కృషి చేయాలని, గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ పేర్కొన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం గంభీరావుపేట పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలు రికార్డ్స్ వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్‌లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పెండింగ్లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్‌లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

**- ఈ సందర్బంగా ఎస్పీ మాట్లాడుతూ**

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. అధికారులు,



సిబ్బందికి అంకితభావంతో విధులను నిర్వర్తించాలన్నారు. నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్సంబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.బ్లూ కోల్ట్ సిబ్బంది డయల్ 100 కాల్ రాగానే వెంటనే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని సమస్యలు పరిష్కరించాలని, రాత్రి సమయాల్లో విధులు నిర్వర్తించే బ్లూ కోల్ట్, పెట్రో కార్ సిబ్బంది పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, రౌడీ షీటర్లపై నిఘా ను ఉంచాలన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు.ఎస్పీ వెంట డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ శివకుమార్ సిబ్బంది ఉన్నారు.



## నేషనల్ హైవే రూట్‌ను మార్చండి

**- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ని కలిసిన అఖిలపక్ష నేతలు, భూ నిర్వాసితులు**

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మీదగా నిర్మించబోతున్న నేషనల్ హైవే 365 బి అలైన్మెంట్ మార్చడం కొరకు సోమవారం కేంద్ర హోమ్ సహాయక మంత్రి బండి సంజయ్, రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆది శ్రీనివాస్ లకు నేషనల్ హైవే 365 బి భూ నిర్వాసిత బాధితులు వినతి పత్రం ఇచ్చారు.నేషనల్ హైవేలో భూములు కోల్పోతున్న వారందరూ సోమవారం బండి సంజయ్‌నీ కలిసి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సిరిసిల్ల మొదటి బైపాస్ రోడ్డు నిర్మాణంలో భాగంగా తాము ఎంతో విలువైన భూములు కోల్పోవడం జరిగిందని,రెండవ సారి నేషనల్ హైవే 365 బి రోడ్డు ఏర్పాటులో భాగంగా గృహ సముదాయాలను,భూములను భారీ స్థాయిలో కోల్పోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లాకు అతి ముఖ్యమైన కలెక్టర్ ఆఫీస్, ఎస్పీ ఆఫీస్, నర్సింగ్ కాలేజ్, సబ్ రిజిస్టర్ ఆఫీస్ మొదలగు కార్యాలయాలు నూతనంగా నిర్మించబోవు నేషనల్ హైవే 365 బి రోడ్డుకు అవతల వైపు వెళ్తున్నాయి కాబట్టి రేపు ప్రజా అవసరాల దృష్ట్యా ప్రజలు ఆయా కార్యాలయాల కు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు.అదేవిధంగా ఆ ప్రాంతాల లో గృహ అవసరాల కోసం నిర్మించుకునే నిర్మాణాల సంఖ్య తగ్గిపోయి ఎంతో ముఖ్యమైన విలువైన భూములు కోల్పోయి పట్టణ అభివృద్ధి పై ప్రభావం ఉంటుందని,పట్టణంలో నూతన గృహాల విస్తీర్ణంపై ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. సిరిసిల్ల పట్టణ ప్రాంతాలకు శివారు ప్రాంతాల నుండి నేషనల్ హైవే 365 బి రోడ్డు నిర్మించేలా అలైన్మెంట్ ను మార్చి సిరిసిల్ల పట్టణ ప్రజలకు, భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, పుర ప్రముఖులు, రైతులు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు కాస్మోటిక్ మెస్ ఛార్జీల పెంపుపై హర్షం

**సూర్య సిరిసిల్ల టౌన్**




గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు మెస్, కాస్మెటిక్ చార్జిలు పెంచడాన్ని హర్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు జాతీయ బీసీ సంక్షేమశాఖ అధ్యక్షులు మ్యాకల పర్శరాములు కృతజ్ఞతలు తెలిపారు. సిరిసిల్ల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మేకల పర్శరాములు మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అడిగినదాని కంటే ఎక్కువ మెస్, కాస్మెటిక్ చార్జీలు పెంచిందన్నారు.తెలంగాణ రాష్ట్రంలోని గురుకుల, సంక్షేమ వసతి హాస్టల్లో విద్యను అభ్యసిస్తున్న సుమారు 7,65,000 మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూర్చే విధంగా ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బీసీ కులగణన విజయ వంతంగా పూర్తి చేసుకొని,బీసీలకు స్థానిక సంస్థ ఎన్నికల్లో 50% రిజర్వేషన్ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘ నాయకులు బిళ్ళ వెంకట్రాములు,గోపి గౌడ్,లోకం వెంకటేశం,ఎడ్ల నరేందర్,వేముల మహేష్,జక్కని చిరంజీవి, బోనాల రాజు,షార్పొద్దీన్,గాజుల మోహన్,స్వామి పాల్గొన్నారు.

## ప్రారంభానికి నోచుకోని వేములవాడ గ్రంథాలయం

**- పోటీ పరీక్షల సన్నద్ధం కోసం సిరిసిల్లకు వెళ్తున్న నిరుద్యోగులు**

**- గ్రంథాలయం ప్రారంభించాలని డిమాండ్**

**సూర్య వేములవాడ**



పోటీ పరీక్షల కోసం నిత్యం అభ్య సన చేయడానికి వేములవాడ పరిసర గ్రామాల నుండి సిరిసిల్లకు వెళ్లవలసి వస్తుందని వేముల వాడలో ఇటీవల నిర్మాణం చేసిన నూతన గ్రంథాలయాన్ని వెంటనే ప్రారంభించాలని పలువురు నిరుద్యోగ యువతీ యువకులు కోరుతున్నారు. ప్రతిరోజు 300 నుండి 400 మంది నిరుద్యోగులు సిరిసిల్ల గ్రంథాలయానికి వెళ్లి చదు వుతున్నట్లు తెలిసింది. వేములవాడ మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇటీవల నిర్మితమైన నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభిస్తే తమకు చదువుకునేందుకు కాస్త సౌకర్యంగా ఉంటుందని పలువురు అభ్యర్థులు అభిప్రాయపడుతున్నారు. సోమవారం నూతన గ్రంథాలయ భవన ఆవర ణలో తమ ఆకాంక్షను వ్యక్తం చేశారు. ప్రభుత్వ విప్ వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ చొరవ తీసుకొని నిరుద్యోగులకు చేదోడు వాదో డుగా ఉండేందుకు నూతన గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించి అందులో పోటీ పరీక్షలకు అవసరమైన అన్ని పుస్తకాలను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## శైవ క్షేత్రాలు కార్తీక శోభ

**సూర్య సిరిసిల్ల టౌన్**

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పలు దేవాలయాలు భక్తులతో కిటికీటలాడాలి. సోమవారం ఉదయం నుంచే మహిళలు దేవాలయాలకు తరలివచ్చి దీపోత్సవం నిర్వహించారు. కార్తీక మాసం మొదటి సోమవారాన్ని పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని శివనగర్‌లోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం, గాంధీనగర్‌లోని శ్రీ విశ్వనాథుల దేవాలయం భక్తులతో కిటలాడాయి. వేకువ జామున నుండి భక్తులు భారీగా తరలివచ్చి దేవాలయ ఆవరణలో దీపాలు వెలిగించారు. అనంతరం దైవ దర్శనం చేసుకున్నారు. పవిత్ర కార్తీక మాసం సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ నోములు వ్రతాలు నిర్వహించుకుంటారు. సోమవారం కావడంతో భక్తులు భారీగా తరలివచ్చి దీపోత్సవం నిర్వహించారు.

## కాంగ్రెస్ నాయకునికి సన్మానం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అడవి పదిర గ్రామానికి చెందిన లక్కం బాబు వీర్నపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సేవాదళ్మండలం అధ్యక్షులుగా నియామకం కాగా వారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా శాలవతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లెంకల లక్ష్మణ్ యాదవ్, జోగుల కాంతయ్య, మండపల్లి రవి, దయ్యాల అంజి, సాన అనిల్ కుమార్, పటేల్, గుగులోత్ గోపాల్ నాయక్, కన్నం దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరి దాన్యం కొనుగోళ్లకు చర్యలు చేపట్టాలి

**- తహసీల్దార్‌కు బిజెపి నాయకులు వినతి**

**సూర్య,ఇల్లంతకుంట**



వరి దాన్యం కొనుగోళ్లను వెంటనే తూకం వేసేలా చర్యలు తీసుకోవాలని మండల బిజెపి పార్టీ కన్వీనర్ దేశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ ఫారుక్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లులకు అలాట్‌మెంట్ ఇవ్వకుండానే వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తూతూ మంత్రంగా ప్రారంభించిందే తప్ప ఇప్పటి వరకు తూకం వేసిన పాపాన పోలేదని, రైతులను కేంద్రాల వద్దే పాడి గాపులు కాసేలా ఇబ్బందులకు గురి చేస్తుందని, వెంటనే ప్రారంభించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చింతలపల్లి శ్రీనివాస్ రెడ్డి,మండల నాయకులు మామిడి హరీష్, కర్ల లక్ష్మణ్, చదవాల రవి, భూమళ్ళ అనిల్ కుమార్, బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు నాయకులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో చందుర్తి సింగిల్ విండో ఆధ్వర్యంలో నిర్వహించే కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు భీమరాజు కనకరాజు తో కలిసి సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ సోమవారం రోజున ప్రారంభించారు. ఈ సందర్భంగా సింగల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్ మాట్లాడుతూ మిల్లుల అలాట్మెంట్ జాప్యం వలన కొనుగోలు ప్రక్రియ ఆలస్యమైనదని రైతులు ఓపికతో కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని దళారులను నమ్మి మోసపోవద్దని మిల్లుల అలాట్మెంట్ ఈరోజే వచ్చిందని ఒకటి రెండు రోజులలో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేస్తామని ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భీమరాజు కనకరాజు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గ అభివృద్ధి తో పాటు రైతు సంక్షేమమె ద్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి రథసారథిలో కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని కల్లబొల్లి మాటలు చెప్పే ప్రభుత్వం కాదని ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వము కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్లు మొగిలి రవి, రమేస్, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు, హమాలి సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు కాదు.. విద్యార్థులే

## - పాఠశాలకెళ్లినా పలుగు, పార తప్పలే

**సూర్య మల్లాపూర్**





నేటి పిల్లలే రేపటి పౌరులు అన్నమాట దేవుడెరుగు నేటి పిల్లలు రేపటి కార్మికులు అనేలా ఎద్దేవా చేస్తూ పిల్లలు చేస్తున్న కూలీ పనికి అద్దం పడుతోంది ఆ పాఠశాల. విద్యాబుద్ధులు నేర్చుకోవాల్సిన విద్యార్థులు కూలీలుగా మారిన ఘటన మండలంలోని మొగిలిపేట్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం చోటు చేసుకుంది. తల్లిదండ్రులు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతూ తమ కష్టం పిల్లలకు రాకుడదని పాఠశాలకు పంపితే విద్యావంతు లుగా మార్చాల్సిన ఉపాధ్యాయులే పిల్లలతో కూలీ పనులు చేయించడం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. పాఠశాలలోని తరగతి గది ఆఫీస్ గదిలోకి.. ఆఫీస్ గది మరో గదిలోకి మార్చాల్సి రాగా కూలీలను పెట్టి చేయించాల్సిన పనిని ఖర్చు ఎందుకులే అనుకున్నారో ఏమో.. ఉపాధ్యాయులే స్వయంగా తొమ్మిదవ తరగతి పిల్లలకు పలుగు, పార ఇచ్చి ఏకంగా ఒక గోడను కూల్చివేయి ంచారు.. కూల్చిన మట్టి తట్టల్లో నింపుకుని ట్రాక్టరులో ఎత్తిపోస్తుండగా సోమవారం నేటి దినపత్రిక సూర్య కంటపడింది. విద్యాహక్కు చట్టం మేరకు విద్యార్థులతో ఎలాంటి పనులు చేయించరాదన్న నిబంధనలు ఆ పాఠశాలకు వర్తించవు అన్నట్లు పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులతో పని చేయించడం పట్ల తల్లిదంర్డులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల తీరుపై జిల్లా ఉన్నతాధికారులు ఏ విధమైన చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి.

# సిసిఐ కొనుగోలు కేంద్రాలలో పత్తికి ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుంది

## - ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

## - పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్

**సూర్య వేములవాడ**

వేములవాడ అర్బన్ మండలం నాంపల్లి, సంకేపల్లి, కోనరావుపేట మండలం సుద్దాలలో ఏర్పాటుచేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాలను ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని , పత్తి రైతులు ఆర్థికంగా బలపడా లని ప్రభుత్వ ఆకాంక్షించారు. పత్తి రైతులు దళారులకు తమ పంటను విక్రయించ వద్దని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే 200 పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని తెలిపారు. తేమ శాతం సరిగ్గా ఉన్న ధాన్యాన్ని సేకరిస్తున్నామని పేర్కొన్నారు. అలాగే ధాన్యం నిల్వలకు సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని ఆపేరల్



పార్క్ వద్దన్న గోదాములను పరిశీలించామని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే దాదాపు రూ. 18 వేల కోట్ల రుణమాఫీ చేసిందని తెలిపారు. మిగతా రైతులకు కూడా సాంకేతిక సమస్యలతో రుణమాఫీ నిలిచిపోయిన వారి సమస్య పరిష్కారం అవుతుందని చెప్పారు. రైతు భరోసా కూడా త్వరలోనే పంపిణీ చేయనున్నా మని తెలిపారు. జిల్లాలో పత్తి పండించిన రైతులు 8 నుంచి 12 శాతం తేమతో తమ పరిధిలోని సీసీఐ కొనుగోలు కేంద్రాలకు పత్తిని తరలించి విక్రయించాలని పేర్కొన్నారు. పత్తి క్వింటాల్ కు 7,521 రూపాయలు, అలాగే తిమ శాతం 8 నుంచి 12 శాతం లోపు ఉన్న పత్తికి 7,200 నుంచి 7,445 మద్దతు ధరగా సీసీఐ నిర్ణయించిందని తెలిపారు. దీంతో రైతులకు తూకం విషయంలో అలాగే డబ్బుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవని స్పష్టం చేశారు. అలాగే ఇల్లంతకుంట మండలంలో సిసిఐ ఆధ్వర్యంలో రెండు పత్తికొండ కేంద్రాలు ప్రారంభిస్తామని వెల్లడించారు. రైతులు రైతులను రాజుగా చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని వివరించారు. ఈ సీజన్ ముగిసిన తర్వాత రైతుల పొలాలలోని మట్టి పరీక్షలు చేయించి దానికి అనుగుణంగా విత్తనాలు ఎంపిక, ఎరువుల వాడకం త్వరలో చేయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాష్, ఆర్డీవో రాజేశ్వర్, ఎమ్మార్వో మహేష్, మునిసిపల్ వైస్ చైర్మన్ బింగి మహేష్, కాంగ్రెస్ అర్బన్ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, మాజీ సర్పంచ్ ఊరడి రాజిరెడ్డి, నాయకులు ఎర్రం రాజు, జడల శ్రీనివాస్ , ప్రభాకర్ రెడ్డి, వస్తాది కృష్ణ ప్రసాద్ గౌడ్,సిసిఐ అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలల్లో ర్యాగింగ్ చట్టరీత్యా నేరం

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - సిరిసిల్ల ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్ నిర్మూలన,నో ర్యాగింగ్ పై అవగాహన సదస్సు

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

కళాశాలలు, విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చేయడం చట్టరీత్యా నేరమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సోమవారం సిరిసిల్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మహిళల రక్షణ,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనపై విద్యార్థిని విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ర్యాగింగ్, గంజాయి, డ్రగ్స్ లాంటి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ ఉత్తమ డాక్టర్లుగా ఎదిగి జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యాసంస్థల్లో యాంటీ ర్యాగింగ్ కమిటీలు ఏర్పాటు చేసి ర్యాగింగ్ ను మొదటి దశలోనే కట్టడి చేయాలని, కలశాల యాజమాన్యాలు విద్యార్థుల అలవాట్లను,



నడవడికను ఎప్పటికప్పుడు గమనిం చాలని సూచించారు. ర్యాగింగ్ చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్న ఎస్పీ తోటి విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించడం, వారిని ఇబ్బందులకు గురి చేయడం లాంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. సీని యర్స్, జూనియర్స్ అనే భేదభావం లేకుండా లేకుండా స్నేహపూర్వకంగా కలిసి మెలిసి విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఆకాంక్షించారు. ర్యాగింగ్ కు పాల్పడే వారి వివరాలను డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించా లన్నారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థా లాంటి వ్యసనాలకు బానిసై విద్యార్థులు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, తల్లిదండ్రు లు మీపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకు ండా కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని విద్యార్థులకు ఎస్పీ సూచించారు. విద్యార్థినిలు మహిళలు మౌనం విడి ముందుకు వచ్చి సమ స్యలు పరిష్కరించుకోవాలని, నిర్భయంగా ముందు కు వచ్చి తమ సమస్యలను చెప్పుకు న్నాప్పుడే మరింత భద్రత కల్పించగలువు తామన్నారు. మహిళలు, విద్యార్థినిలు ఏమైనా వేధింపులకు గురైతే జిల్లా షీ టీమ్ నెంబర్ 8712656425 కు పిర్యాదు చేయాలని, పిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ, కళాశాల యాజమాన్యం, విద్యార్థిలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

## - ప్రజావాణి ఫిర్యాదులు : 22

## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తు లకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డితో కలసి కలెక్టర్ స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారా నికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారు లను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 22 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారు లను పరిష్క రించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి, ఆర్డీఓ లు మధు సుధన్, శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ. హన్మంత రావు, వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కళాభారతి పనులు తనిఖీ చేసిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యా లయం పక్కన ఉన్న కళాభా రతిలో జరుగుతున్న అభివృద్ధి పనులను సోమవారం కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. రూ.18 లక్షలతో చేపట్టిన స్టేజి, కలరింగ్, ఎలక్ట్రికల్ వర్క్స్ , మరుగుదొడ్ల నిర్మాణం, సౌండ్ సిస్టం, కుర్చీలతో పాటు ఇతర మరమ్మతులను అధికారులను అడిగి తెలుసుకున్నారు.పనులన్నీ సత్వరమే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ ఆయూబ్ ఖాన్, ఈఈ యాదగిరి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# సూర్య కథనానికి స్పందన

**సూర్య, వీణవంక**

నీటి సమస్యను పరిష్కరించాలని ఆదివారం సూర్య దినపత్రిక ప్రచురించిన వార్తకు అధికారులు స్పందించారు. వివరాల ప్రకారం వీణవంక మండలం మామిడాల పల్లి గ్రామపంచాయతీ పరిధిలో నీటి సమస్య తో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాగా దీనిపై సోమవారం గ్రామపంచాయతీ కార్యదర్శి, ఎంపీఓ లు స్పందించి హుటాహుటిన గేట్ వాల్ ను సిబ్బంది ద్వారా తీసుకొని కరీంనగర్ కు వెళ్లి మరమ్మ త్తులు దగ్గరుండి చేయించారు. సమస్యను వెతికి పరిష్కారంపై దృష్టి సాధించారు. పత్రిక ప్రకటన ద్వారా నీటి సరఫరా అధికారులు తక్ష ణమే స్పందించి గ్రామానికి వచ్చి సమస్యను తనిఖీలు చేసి పరిష్కారం చేస్తామని చెప్పడం జరిగింది. వారికి కాంగ్రెస్ పార్టీ నాయ కులు గుండేటి మహేష్, యాదవ సంఘం అధ్యక్షులు తదితరులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య ఎఫెక్ట్


నీటి సమస్యను పరిష్కరించాలి

సూర్య, వీణవంక

ణవంక మండలం మామిడాలపల్లి గొల్లపల్లిలో) పది రోజులుగా నీటి సమస్యను కాలనీవాసులు ఎదుర్కొంటు న్నారు. ఎన్నిసార్లు గ్రామపంచాయతీ కార్యదర్శికి నీటి సమస్యపై తెలియ జేసినప్పటికీ కూడా నిర్లక్ష్యంగా వ్యవ హరించడం, పంచాయతీ నిధులు లేనటువంటి పరిస్థితి అని చెప్పడం, ఇదే సమస్య ప్రతిరోజు కొనసాగడం, నీటి ట్యాంకర్ ద్వారా ప్రతిరోజు నీటిని సరఫరా చేసే పరిస్థితి నెలకొంది. ఈ సమస్యను వెంటనే పరిష్కరించి గ్రామ సమస్యలపై దృష్టి పెట్టాలని యాదవ సంఘ అధ్యక్షులు మ్యాకల కొమురయ్య కోరారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్తగా ఎల్లప్పుడూ ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం కొట్లాడే వ్యక్తి, సామాజిక కార్యకర్త, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తెలియజేశారు. వారి ద్వారా అయినా పై అధికారులకు తెలియాలనే ఆలోచనతో వారిని సంప్రదించి ఈ కార్యక్రమం లో తను మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పైన చెడు పేరు వచ్చే అవకాశం ఉంది. ప్రజలకు ఇబ్బంది పడకూడదని, ఇది ప్రజా పాలన ప్రజలపై దృష్టి పెట్టాలని, ఏమాత్రం నిర్లక్ష్యం వ్యవహరించిన చర్యలు తప్పవు అని, కాంగ్రె స్ పార్టీ విధి విధానాలతో ప్రజలకు పనిచేస్తుంది అని కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘ ఎన్ఎస్ యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండేటి మహేష్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నేత వంగ రమేష్, రాకేష్, రాజు, ప్రవీణ్, మనోజ్, ప్రదీప్, సది తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన హామీలు ప్రభుత్వం నెరవేర్చాలి

## - బీజేపీ పట్టణ శాఖ పక్షాన తహశీల్దార్‌కు వినతి

**సూర్య వేములవాడ**



కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు వేములవాడ భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణాధ్యక్షుడు రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 11 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చకపోవడం చాలా బాధాకరమైన విషయం అన్నారు.రైతులు వరి కోతలు మొదలుపెట్టి దాదాపుగా నెల రోజులు గడుస్తున్నా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేనందున కళ్ళల్లో పోసిన ధాన్యంపై రైతులు ఆవేదన చెందుతున్నారని, ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కొనుగోలు కేంద్రాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు అనేక ఇబ్బందులకు రైతులు గురవుతున్నారని తెలిపారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ఎక్కువ మొత్తంలో ఏర్పాటు చేసి భేషరతుగా తడిచిన ధాన్యాన్ని ఎలాంటి తాలూ, తప్ప, తరుగు లేకుండా వడ్ల కొనుగోలు వెంటనే చేపట్టాలని సూచించారు. రైతులకు కళ్ళాలల్లో ఉన్నటువంటి వడ్లకు సరిపడా టార్పలిన్ కవర్లు అందజేయాలన్నారు. ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ 500 రూపాయల బోనస్ అని చెప్పి ఇప్పుడు కేవలం సన్నవడ్లకు మాత్రమే అని చెప్పి తప్పించుకునే ప్రయత్నం చేస్తుందని, కనుక వెంటనే అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించాలన్నారు. అలాగే పూర్తిస్థాయిలో రైతులకు రుణమాఫీ చేసి ఇప్పటివరకు చెల్లించనటువంటి రైతుబంధును వెంటనే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఫసల్ బీమా యోజన పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిన్నింటి హనుమన్లు, గుడిసె మనోజ్, రేగుల రాజకుమార్, నామాల శేఖర్, బిల్ల కృష్ణ, రేగుల శ్రీకాంత్, మామిళ్ళ లక్ష్మీరాజం, ఖమ్మం పృథ్వీరాజ్, సగ్గు రాహుల్, కొరెవు వెంకటేష్, రంజిత్ రెడ్డి, నగేష్ యాదవ్ బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## నేడు మంథనికి రానున్న అయోధ్య రామ యంత్ర రథయాత్ర

**సూర్య మంథని**



అయోధ్యలో ప్రతిష్ఠించబోయే రామ యంత్ర రథయాత్ర మంగళవారం మంథని పట్టణానికి రానున్నట్లు రామయంత్ర రథయాత్ర కోఆర్డినేటర్ బొబ్బిలి శ్రీధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగద్గురువు కంచి పీఠాధిపతుల ఆజ్ఞ మేరకు కంచి నుంచి అయోధ్య వరకు 150 కిలోల బంగారు పూతతో తయారుచేసిన రామయంత్ర రథయాత్ర కొనసాగుతుందని, యాత్రలో భాగంగా మంగళవారం మంథనికి వస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పట్టణంలో సాయంత్రం ఐదు గంటలకు గాంధీ చౌక్ నుండి శోభాయాత్ర ప్రారంభమవుతుందని భక్తులందరూ శోభయాత్రలో పాల్గొనాలని ఆయన కోరారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**- తహసీల్దార్ వాసంతి**

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని కమాన్ పూర్, సిద్దిపల్లె, ములకలపల్లి, రాజాపూర్, గుండారం, పేరపల్లి గ్రామాల్లో సోమవారం సెర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడారు. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ "ఏ" రకానికి రూ. 2320 లుగా, సాధారణ రకానికి రూ.2300/- లుగా మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా దాన్యాన్ని తీసుకొచ్చి కనీస మద్దతు ధరను పొందాలని కోరారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని సూచించారు. అలాగే రైతులు వరి ధాన్యాన్ని తేమ శాతం 17 ఉండేవిధంగా, చెత్త,తాలు, మట్టి పెళ్ళలు, రాళ్లు, పొద్దె పోయిన, రంగు మారిన, మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం, పూర్తిగా తయారు కాని, ముడుచుకుపోయిన ధాన్యం, తక్కువ రకముల మిశ్రమం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, మండల వ్యవసాయ అధికారి గిరి రామకృష్ణ, ఆర్ఐ గౌతమ్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, ఏపీఎం శైలజా శాంతి, సీసీ లు శ్రీనివాస్, రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీని మరింత బలోపేతం చేయండి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పోశానిపేట గ్రామంలో సోమవారం బిజెపి వేములవాడ నియోజక వర్గ నాయకుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కంటే సత్యనారాయణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం బిజెపి పార్టీలో చేరాలని, మోడీ ప్రభుత్వంకు మరింత మద్దతు తెలిపి బిజెపి పార్టీని బలోపేతం చేయాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు బత్తుల రవి, ఆంజనేయులు, తిరుపతి తదితరులు ఉన్నారు.

## నర్సరీల పెంపకం పై అవగాహన తప్పనిసరి

**- ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి**

**సూర్య పెగడపల్లి**



నర్సరీ నిర్వహణపై సంబంధించి గ్రామ పంచాయతీలో పనిచేసే ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో ఏ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని నందగిరి గ్రామ నర్సరీ లో అటవీశాఖ ఆధ్వర్యంలో సోమవారం నర్సరీల నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా నర్సరీ నిర్వాహకులకు, మొక్కల పెంపకం, సంరక్షణ, ఎరువుల వాడకం, లాంటి తదితర అంశాలపై అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ సౌమ్య, ఎంపీ ఓ మహేందర్, ఏపీవో అనిల్, ఈసీ రమాపతి, టి ఏ రాజేశం, నాని, పంచాయతి సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచుల ముందస్తు అరెస్ట్

**సూర్య వెల్గటూర్**



పెండింగ్ బిల్లులు చెల్లించాలని తలపెట్టిన సీఎం రేవంత్ రెడ్డి ఇంటి ముట్టడికి తరలివెళ్లకుండా మండలంలోని ఆయా గ్రామాల మాజీ సర్పంచులను సోమవారం పోలీసులు ముందస్తు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్లు మాట్లాడారు. అప్పులు చేసి గ్రామాల్లో పనులు చేపట్టి గ్రామాల అభివృద్ధికి పాటుపడితే అప్పుల్లో కురుకపోయామని పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మాజీ సర్పంచ్‌లు బోడకుంటి రమేష్, కొప్పుల సాగర్,లింగమ్మ రాజేశ్వర్ రెడ్డి, రూపారాణి రామచంద్రం గౌడ్, బాలసాని రవి, మెరుగు కొమురయ్యలను ముందస్తు అరెస్ట్ చేశారు.

## సదర్ సమ్మేళనాన్ని ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు కృతజ్ఞతలు

**- మేకల మారుతి యాదవ్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణలో యాదవుల అతి ముఖ్యమైన జీవనాధారం అయిన పాడి పరిశ్రమ, ఆ జీవాలతో యాదవుల జీవితంలో విడదీయరాని అనుబంధం ఉంటుంది దానికి గుర్తుగా దీపావళి పండుగ తర్వాత రెండో రోజు జరుపుకునే పాడి పరిశ్రమకు సంబంధించిన జీవాలను అలంకరించి వాటిని పూజించే సంప్రదాయం స్వాతంత్ర్య రాకముందు నిజాం కాలం నుంచి కొనసాగుతుంది.అట్టహాసంగా జరుపుకునే యాదవుల సదర్ సమ్మేళనాన్ని పండుగను రాష్ట్ర పండుగగా గుర్తించినందుకు మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఈ నెల 02 వ తేదీన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సదర్ సమ్మేళనాన్ని ప్రతి ఏడాది రాష్ట్ర పండుగగా ఘనంగా నిర్వహించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను శాంతి కుమారి ఆదేశించారు. ఇట్టి గొప్ప నిర్ణయాన్ని తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కి యాదవ సమాజం పక్షాన మేకల మారుతి యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు. యాదవులందరూ ఐక్యతతో ఉండి సదర్ సమ్మేళనాన్ని ప్రతి గ్రామ గ్రామాన పండగల నిర్వహించాలని కోరారు.

## ఇరుకుల్ల అక్రమ ఇసుక రవాణా పై ప్రజా వాణి లో ఫిర్యాదు

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామంలోని స్థానిక వాగు నుండి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను రాత్రి అనక పగలనక కొంతమంది అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు పలు మార్లు ఫిర్యాదు చేసినా ఎవ్వరు పట్టించుకోలేదు. దీంతో ఇరుకుల్ల గ్రామం లో అక్రమ ఇసుక రవాణా అరికట్టవలసినదిగా కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాశిపాక రాకేష్ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వేదికగా నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాశిపాక రాకేష్ మీడియా మిత్రులతో మాట్లాడుతూ ఇరుకుల్ల గ్రామంలోని ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న వారు ఎంతటి వారైనా వారిపై తగిన వెంటనే చర్యలు తీసుకోవాలని, అనుమతి లేని వాహనాలను ఊర్లోకి రాకుండా పలు నిబంధనలు ప్రవేశ పెట్టి అక్రమ రవాణాను అడ్డుకోవాలని, ఇదే విషయం ఎన్నో సార్లు సంబంధిత అధికారులకు విన్నవించిన ఎవ్వరు అసలు పట్టించుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం ఎంతో బాధగా అనిపించిందని జిల్లా కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకుని ఇరుకుల్ల గ్రామంపై దృష్టి సారించాలని కోరారు.

## వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసినజిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్**

**సూర్య, రాయికల్**



జిల్లాలోని వివిధ గ్రామాలలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులకు సూచించారు. రాయికల్ మండలంలోని మహితాపూర్,రామాజీపేట్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ధాన్యం ఎంత మొత్తంలో వస్తుంది, ధాన్యానికి సంబంధించిన తేమ ఏ విధంగా ఉందని పరిశీలించారు. అలాగే ధాన్యాన్ని తీసుకొని దాని మ్యాచర్ ఏ విధంగా ఉంది అని తనిఖీ చేశారు. సంబంధిత ఏఈఓ ను కేంద్రం ఏ విధంగా నడుస్తుంది అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని,రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ ఎమ్మార్వో ఖయ్యూం,మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, సీఈఓ రవికుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఉద్యమ కేసులు ఎత్తివేయాలి

**- వీరవేణీ మల్లేశం యాదవ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఉద్యమకారులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని కాంగ్రెస్ సీనియర్ నాయకులు బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు వీరవేణీ మల్లేశం యాదవ్ అన్నారు. కరీంనగర్ జిల్లా కోర్టులో ఉద్యమం కోసం పోరాడిన నాయకులు ఉద్యమకారులు కంసాల మల్లేశం, చొక్కాల రాము, మైలారం తిరుపతి,ఎండి సలీమ్ తదితరులు కోర్టుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా వీరవేణీ మల్లేశం మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లా ఏర్పడితే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, స్థానికంగా జిల్లా ఆఫీసులు వస్తే పేద ప్రజలకు అందుబాటులో ఉంటుందని,సిరిసిల్ల జిల్లా అభివృద్ధి చెందుతుందని పోరాటం చేయటం జరిగిందన్నారు. జిల్లా ఏర్పడి పది సంవత్సరాలు కావస్తున్నా ఇప్పటి వరకు జిల్లా ఉద్యమకారులు కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. నాడు జిల్లా ఏర్పాటు కోసం జైలుకి కూడా పోవడం జరిగిందని గుర్తు చేశారు. జిల్లా ఉద్యమకారులపై ఉన్న కేసులను ఎత్తివేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## కలెక్టర్‌ను కలిసిన జిల్లా గ్రంథాలయ చైర్మన్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపెల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్‌గా ఇటీవల నియామకమైన అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియామకమైన మినుపాల ప్రకాష్ రావు లు సోమవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావుతో కలిసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలెక్టర్ ఛాంబర్‌లో శాలువాతో సన్మానించి, పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ ప్రకాష్ రావులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# దత్తాత్రేయ ఆలయానికి ఎంపీ నిదులతో బోటు అందజేసిన బండి సంజయ్

**సూర్య బోయినపల్లి**

రాజకీయాల్లో కేసీఆర్, కేటీఆర్ కుటుంబాలను చూస్తే అసహనం వేస్తుందని కేంద్ర హెూంశాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అన్నారు. కులగనన చేయకపోతే కులాలేం మారవంటూ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్ పల్లి మండలంలోని వరద వెల్లి గ్రామంలోని దత్తాత్రేయ ఆలయానికి మిడ్ మనేరు డ్యాం లో భక్తులు వెళ్లేందుకు తన ఎంపీ నిధులతో బోట్ అందజేశారు. బోటును ప్రారంభించేందుకు వచ్చిన కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఒగ్గు కళాకారులతో కొద్ది దూరం ర్యాలీగా స్వాగతం పలికారు . అనంతరం బోటు వద్ద జిల్లా కలెక్టర్ సందీప్ కుమారు ఝు తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం దత్తాత్రేయా



ఆలయానికి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జిల్లా కలెక్టర్ లు బోటులో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆలయానికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్,జిల్లా కలెక్టర్ కు ఆశీర్వచనం అందజేసి శాలువా కప్పి దత్తాత్రేయ ని ఫోటో ను అందజే సారు. అనంతరం మీడి యాతో మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా దత్తాత్రేయ స్వామి వారి దర్శించుకున్నానని, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశానని అన్నారు. దత్తాత్రేయ స్వామి వారి దర్శించుకునేందుకు డ్యాములో నుండి వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారి సౌకర్యార్థం ఎంపీ నిధుల నుండినేడు బోటును ప్రారంభం చేసుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి,వడ్లు కొనడం లేదన్నారు. రైతులంతా కాంగ్రెస్ ప్రభుత్వం పైఆగ్రహంగా ఉన్నారని, వెంటనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణరెడ్డి,ఎంపీడీవో జయశీల, మండల అధ్యక్షులు గుడి రవీందర్ రెడ్డి, నాయకులు ఏనుగుల తిరుపతి, అల్లాడి రమేష్, మోహన్, తదితరులు ఉన్నారు.

## వర్కర్ టు ఓనర్ షెడ్లను ఇతర అవసరాలకు కేటాయించవద్దు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు సంబంధించిన కార్మికులను ఓనర్లుగా చేసే దిశగా గత ప్రభుత్వం వర్కర్ టు ఓనర్ పథకాన్ని ప్రారంభించగా, ప్రస్తుత ప్రభుత్వం వర్కట్టు ఓనర్ షెడ్లను ఇతరులకు కేటాయించ డాన్ని నిరసిస్తూ సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు.జిల్లా పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు చేనేత జౌళి శాఖ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి ఏడికి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మూషం రమేష్ మాట్లాడుతూ కార్మికులకు శాశ్వత ఉపాధి కల్పన కోసం గత ప్రభుత్వం నిర్మించిన వర్కర్ టు ఓనర్ వీవింగ్ షెడ్లను ఇతరులకు కేటాయించవద్దని అన్నారు. కార్మికులను ఓనర్లుగా చేసే దిశగా షెడ్ల నిర్మాణం పూర్తయిందని సాంచాలు ఫిట్ చేస్తే ప్రారంభమయ్యే దశలో ఉన్నాయని,కాంగ్రెస్ ప్రభుత్వం అట్టిషెడ్లను ఇతరులకు కేటాయిస్తూ జీవోలు జారీ చేస్తున్నారని దీనిని తాము వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే అందులోని రెండు షెడ్లను సెస్ సంస్థకు స్టోర్ నిర్వహణకు అప్పగించిందని మరికొన్ని షెడ్లను ధాన్యం సేకరణకు కేటాయించే ప్రయత్నం జరుగుతుందని మరోవైపు యువ పారిశ్రామిక వేత్తలకు ఉచితంగా షెడ్లను అప్పగించే ప్రయత్నం చేస్తుందని అన్నారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కార్మికుల కోసం నిర్మించిన షెడ్లను నూతన సంచాలు ఏర్పాటు చేసి వర్కర్ టు ఓనర్ పథకాన్ని పూర్తి చేయాలని ముషం రమేష్,కోడం రమణలు డిమాండ్ చేశారు.లేకుంటే ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

## ఉపాధ్యాయుల నిరసన

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం గర్జనపల్లి గ్రామం ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటులో జరిగిన అవకతవకలను నిరసిస్తూ, గర్జనపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు నల్ల రిబ్బన్లు ధరించి సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు కులేరి ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ జిల్లాలో జరిగిన ఉపాధ్యాయుల సర్దుబాటు ప్రక్రియ శాస్త్రీయంగా లేదని, జి.ఓ 25 కు విరుద్ధంగా జరిగిన సర్దుబాటు ప్రక్రియను నిలిపివేసి, కౌన్సెలింగ్ ద్వారా మళ్ళీ నిర్వహించాలని కోరారు. మారుమూల గ్రామాల్లోని చాలా పాఠశాలల్లో ఏకోపాధ్యాయులే ఉన్నారని, సరిపడా బోధన సిబ్బందిని నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు వెంగళ శ్రీనివాస్, భూక్య గజన్, బలరాం నాయక్, మంజుల, శ్రీనివాస్, కవిత పాల్గొన్నారు.

## పెద్ద లింగాపూర్‌లో రోటరీ క్లబ్ వారి ఏక రూపక్రీడా దుస్తులు అందజేత

**సూర్య. ఇల్లంతకుంట**




మండలంలోని పెద్దలింగాపూర్ ప్రాథమిక పాఠ శాలలో రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ వారి సౌజన్యంతో విద్యార్థిని విద్యార్థులకు ఏకరూప క్రీడా దుస్తులు, షూస్ ను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో చదివే పిల్లలందరూ ఏకరూపం దుస్తులు ధరించి నిరంతరం పాఠశాలకు వచ్చి విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు,ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఈ విధంగా సహాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వి. బాలకోటరెడ్డి, ఘాన్సీ, మహేందర్ రెడ్డి,శ్యామ్,రమణ రెడ్డి అమరెందర్ రెడ్డి,మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్,జడ్పీహెచ్ పి ప్రధానోపాధ్యాయులు బోయిని తిరుపతి,ప్రధానోపాధ్యాయులు జి.సందీప్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు, ఎస్ఎంసి ఛైర్పర్సన్ పసుల కావ్య,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం లీడర్ ఎస్ పి సునీల్ కుమార్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం కంచర్ల గ్రామంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం సందర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ప్రధానమంత్రి ఆవాస్ యోజన నేషనల్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం నేషనల్ రూరల్ లైవ్ లీ వుడ్ ప్రోగ్రాం పథకాలు సంబంధించి గ్రామాలలో జరిగిన పనుల గురించి సోమవారం తనిఖీ చేశారు. క్షేత్రస్థాయిలో జరిగిన పనులను పరికార్లను పరిశీలించారు, పనుల ను చూసి సంతృప్తికరంగా ఉన్నాయని హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం లీడర్ ఎస్ పి సునీల్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వస్తున్న పథకాలను ప్రజలు అందరూ సద్వి వినియోగపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ లెవెల్ మానిటరింగ్ టీం లీడర్ ఎస్ పి సునీల్ కుమార్, సభ్యులు స్నేహా,నజీబ్, ఏపీ డి నర్సింహులు, ఐకేపీ డి.పి.యం సుధారాణి, ఎంపిడిఓ రఘురాం, ఏ.పి. ఓ శ్రీహరి, ఏ.పి.యం నర్సయ్య,సాంకేతిక సహాయకులు అనిత, గంగాధర్, పంచాయతీ కార్యదర్శి తిరుపతి, ప్రజలు, మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## రామాలయాన్ని దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలో గలఅతి పురాతన శ్రీ సీతారామచంద్రస్వామి రామాలయాన్ని సోమవారం రోజున జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ మల్లు గారి నర్సయ్య గౌడ్ 700 ఏళ్ల చరిత్ర గల ఆలయ విశిష్టతను నందదీపం యొక్క ప్రత్యేకతను ఆలయ అభివృద్ధి ఎస్పీకి వివరించారు. అఖండ నంద దీపాన్ని అతి పురాతన ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఏస్పీ అన్నారు. వీరి వెంట డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ శ్రీనివాస్, ఎస్సై శివకుమార్, అర్చకులు పార్థసారధి శర్మ, ఆలయ కమిటీ సభ్యులు పత్తి స్వామి, రాజ్ చేపూరి, రాధాకిషన్, రాం ప్రసాద్, భక్తులు తదితరులు ఉన్నారు.

## రెండు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభమవుతాయి

**- కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేస్తాం**

**- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్**

**- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాము నాయక్**

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల మండల కేంద్రం లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు భూత శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ నాయకులు ధర్నాలు చేస్తూ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్లు కొనదట అని చెప్పుతో రైతులను మోసం చేస్తున్నారని అన్నారు. మరో రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేస్తామని అన్నారు. ప్రతి గింజలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి ఓర్వలేక ఇలా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూత శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు పని శివరామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ రాముల నాయక్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ లెంకల లక్ష్మణ్, చైర్మన్లు చంద్రమౌళి, తుడుము రవీందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు బొంగు తిరుపతి యాదవ్, కిసాన్ సేల్ అధ్యక్షుడు లెంకల రాజు, ఎస్టీసీలు అధ్యక్షుడు హరిలాల్ నాయక్, తిరుపతి, బీసీ సెల్ అధ్యక్షుడు నందగిరి శ్రీనివాస్, మదన్ లాల్, సీనియర్ నాయకులు కాంతయ్య, జనార్ధన్, సోషల్ మీడియా కన్వీనర్ మండపల్లి రవి, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ మెప్పు కోసం వినోద్ కుమార్‌పై బిజెపి నాయకుల విమర్శలు

**- వినోదన్న సైన్యం జిల్లా అధ్యక్షులు ఎగదండి రవి**

**సూర్య గంభీరావుపేట**



కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మెప్పుకోసం కొందరు బిజెపి నాయకులు మాజీ ఎంపీ వినోద్ కుమార్‌పై విమర్శలు చేస్తున్నారని వినోదన్న సైన్యం జిల్లా అధ్యక్షులు ఎగదండి రవి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినోద్ కుమార్ బండి సంజయ్‌ను ఎక్కడ విమర్శించలేదని సూచన మాత్రమే చేశాడని ప్రెస్ మీట్‌ను చూసి మాట్లాడాలని, వినోద్ కుమార్ ఎంపీగా ఉన్న సమయంలో జిల్లా అభివృద్ధి కోసం నేషనల్ హైవేలను ప్రతిపాదించడం జరిగిందన్నారు. అందులో భాగంగానే దుద్దెడ, సిద్ధిపేట, సిరిసిల్ల, వేములవాడ, చందుర్తి, కోరుట్ల వరకు నేషనల్ హైవే కావాలని అనేక సందర్భాలలో కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేసి రూ.1100కోట్లతో మంజూరి చేయించడం జరిగింద న్నారు. బండి సంజయ్‌ను విమర్శలు చేసారని బీజేపీ నాయకులు మాట్లా డడం సిగ్గుచెటని అన్నారు.

## ప్రభుత్వ పథకాలు, పరిసరాల పరిశుభ్రత పై సాంస్కృతిక సారదుల కళా ప్రదర్శన

**సూర్య బోయినపల్లి**



కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో బొయినిపల్లి మండలం రేగులపల్లె గ్రామంలో తెలంగాణ సాంస్కృతిక సారథి పొత్తూరి రాజు కళా బృందం కళా ప్రదర్శన ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పాట,మాట ద్వారా చక్కని కళా ప్రదర్శన ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి తడి పొడి చెత్తను వేరువేరు చేసి గ్రామ పంచాయితీ సిబ్బందికి అందించాలని అదేవిధంగా పరిసరాల పరిశుభ్రత సీజనల్ వ్యాధులపై చక్కని పాటలు పాడి ప్రజలను చైతన్య పరిచారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తగా ఉండా లని, తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. స్వచ్ఛదనం పచ్చదనంపై గ్రామ ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి వేములవాడ టీం లీడర్ పొత్తూరి రాజు, కళాకారులు గడ్డం దేవయ్య, పూదూరు సంజీవ్, అంతర్పుల ఝాన్సీ,లావణ్య, కిన్నర శ్రీలత, అనుముల శిరీష గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సింగరేణిలో ఈ నెల 25వ తేదీ నుంచి 55వ రక్షణ ఉత్సవాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో ఈ నెల 25వ తేదీ నుంచి డిసెంబర్ 7వ తేదీ వరకు యాన్యువల్ సేఫ్టీ పక్షోత్సవాలు-2023 నిర్వహించనున్నారు. ఈ మేరకు యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. 55వ రక్షణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించింది. . 22 భూగర్భ గనులు, 17 ఓపెన్ కాస్ట్ లు, టీఎస్ జన్ కో ఓపెన్ కాస్ట్, సిహెచ్ పిలు, ఏరియా వర్క్ షాప్, 132 కెవి సబ్ స్టేషన్, సోలార్ ప్లాంట్ లు, కాలనీలు, ఎంవిటిసి లు, హాస్పిటల్స్, సాండ్ స్టోయింగ్ లలో ఈ ఉత్సవాలు నిర్వహించాలని సూచించింది. అన్ని ఏరియాలను మూడు విభాగాలుగా విభజించి ప్రత్యేక కమిటీల ద్వారా రక్షణ అధికారుల బృందం తనిఖీలు నిర్వహిస్తుంది. మొత్తం 67 ప్రైజ్ లు ఇస్తారు.



మూడు గ్రూప్ లు గా అధికారుల బృందం ను ఏర్పాటు చేశారు. అండర్ గ్రౌండ్ మైన్స్ లో గ్రూప్-1 లో శాంతిఖని గని, ఆర్ కె-7 ఇంక్లైన్, వకీల్ పల్లి మైన్, అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్, జీడీకే-11 ఇంక్లైన్, కెపియుజి మైన్, పివికె-5 ఇంక్లైన్, గ్రూప్-2 లో కెటికే-1 అండ్ 1ఏ ఇంక్లైన్స్, కెటికే-5 అండ్ 5ఏ ఇంక్లైన్స్, కెటికే-6 ఇంక్లైన్, కెటికే ఓసీపీ-3, జిడికే-2 అండ్ 2ఏ ఇంక్లైన్, ఆర్ కె-5 ఇంక్లైన్, ఆర్ కె-6 ఇంక్లైన్, ఆర్ కె-ఎన్ టి మైన్, గ్రూప్-3 లో జిడికే-1 అండ్ 3 ఇంక్లైన్స్, కాసిపేట మైన్, కాసిపేట-2 ఇంక్లైన్, కేకే-5 ఇంక్లైన్, ఐకె-1 ఏ ఇంక్లైన్, ఎస్ ఆర్ పి-1 ఇంక్లైన్, ఎస్ ఆర్ పి-3 అండ్ 3 ఏ ఇంక్లైన్స్, ఓపెన్ కాస్ట్ మైన్స్ లో గ్రూప్-1 లో జెవిఆర్ ఓసీపీ, ఎస్ ఆర్ పి ఓసీపీ, పీకే ఓసీపీ, ఆర్జీ ఓసీపీ-1, ఆర్జీ ఓసీపీ-2, ఆర్జీ ఓసీపీ-3, గ్రూప్-2 లో కేటీసీపీ-2, జెకె-5 ఓసీపీ, కెటికె ఓసీపీ-2, కెటికె ఓసీపీ-3, తాడిచర్ల, మణుగూరు ఓసీపీ, గ్రూప్-3 లో ఖైరగురా ఓసీపీ, జీడీకే కోల్ మైన్, ఐకె ఓసీపీ, ఆర్ కె ఓసీపీ, కేకే ఓసీపీ, కిష్టారం ఓసీపీ లలో అధికారుల బృందం తనిఖీలు నిర్వహిస్తుంది.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

**సూర్య, రాయికల్**



రాయికల్ పట్టణంతోపాటు,ఇటిక్యాల గ్రామా ల్లో ఇటీవల మృతి చెందిన పలువురు కుటుంబాలను కరీంనగర్ పట్ట భద్రుల ఎమ్మెల్సీ టీ.జీవన్ రెడ్డి పరామర్శించారు. రాయికల్ పట్టణానికి చెందిన పాత్రికేయులు చింతకుంట సాయికుమార్ వాళ్ల తండ్రి చింతకుంట గంగారం,మైనార్టీ నాయకులు రావుఫ్ భార్య ఫర్ హీన బేగం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాలను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.అలాగే మండలం లోని ఇటిక్యాల్ గ్రామంలో బొడగం జితేందర్ కి ఆపరేషన్ అయి అనారోగ్యంతో ఉండగా వారి నివాసంలో కలిసి ప్రస్తుత వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకున్నారు.వీరి వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోపి రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేష్,యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆదిరెడ్డి, మాజీ సర్పంచులు మండల నాయకులు శ్రీనివాస్ యాదవ్, జలంధర్ రెడ్డి,దివాకర్ రెడ్డి గ్రామ నాయకులు యూత్ నాయకులు వివిధ హోదాలో ఉన్న నాయకులు ఉన్నారు...

# విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**- ప్రభుత్వాలు మారిన విద్యార్థుల సమస్యలు తీరడం లేదు.**

**- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠ రెడ్డి**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**

రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అన్నారు.సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి, పెద్దపల్లి జిల్లా ఏఐఎస్ఎఫ్ నిర్మాణ బాధ్యులు తాండ్ర సదానందం హాజరయ్యారు. ఈ సందర్భంగా మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వాలు మారినప్పటికీ విద్యార్థుల సమస్యలు మాత్రం తీరడం లేదని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని, విద్యాశాఖను ముఖ్యమంత్రి తన వద్ద ఉంచుకుని ఇంతవరకు ఒక్క సమీక్షా సమావేశం కూడా నిర్వహించలేదని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో నూతన జాతీయ విద్యా విధానం అమలు చేయబోమని ప్రకటిస్తూ రేవంత్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని అన్నారు. ఇప్పటికైనా విద్యారంగ సమస్యలపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించి, వెంటనే సమస్యలను పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పెద్దపల్లి జిల్లా ఏఐఎస్ఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం, ఆఫీస్ బేరర్స్ మాతంగి సాగర్, శివరామకృష్ణ, శ్రీ వర్ధన్,అభిరామ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ప్యాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని చంద్రంపేటలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మున్సిపల్ చైర్పర్సన్ జిందం కళ చక్రపాణి ప్రారంభించారు.స్థానిక 12వ వార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సిరిసిల్ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పురపాలక సంఘం అధ్యక్షురాలు జిందం కళ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో అత్యధిక మంది ఉపాధి పొందుతున్నారంగం వ్యవసాయం రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో విక్రయించాలని దళారులకు తక్కువ ధరకు అమ్మి మోసపోవద్దని అన్నారు. ప్రభుత్వ అధికారులు లారీల సమస్య,రైస్ మిల్లర్ల సమస్యను,గోనే సంచుల కొరత,హమాలీ కూలీలు కొరత లేకుండా అందర్నీ సమన్వయం చేస్తూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు పూర్తిస్థాయిలో చివరి గింజ వరకు కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సభ్యులు పాతూరి రాజి రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఒగ్గ రాజేశం,మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు శ్రీనివాస్, రైతులు,హమాలీ సంఘం,ప్యాక్స్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు.

**- ఏఎంసి.చైర్ పర్సన్. ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి.**

**సూర్య,ఇల్లంతకుంట**



వరి ధాన్యం కొనుగోళ్లను తూకం వేసి ప్రారంభించిందని రైతులు ఎవరూ కూడా అధైర్య పడవద్దని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఐరెడ్డి చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. సోమవారం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో వరి దాన్యాన్ని తూకం వేసిప్రారంభం చేసినట్లు తెలిపారు.ఏర్పాటు చేసిన ప్రతి కేంద్రంలో తూకం వేసేందుకు చర్యలు చేపట్టిందని చెబుతూ, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని,ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దుకు కృషి చేస్తుందని తెలిపారు. మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రంలో తూకం వేసే తీరును పరిశీలించి,తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,డైరెక్టర్లు తోట్ల వీరేశం, మచ్చ రాజేశం, కొమ్ము నర్సింగం,ఐరెడ్డి సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నేడే పెద్దపల్లి జిల్లా రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీల ఎంపిక

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని వాణి సెకండ్ స్కూల్ బాలబాలికల రాష్ట్రస్థాయి నెట్ బాల్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా నెట్ బాల్ అధ్యక్ష కార్యదర్శులు సానా రామకృష్ణారెడ్డి, కార్యదర్శి. బుద్దుల తిరుపతి యాదవ్ తెలిపారు. ఎంపికైన జిల్లా టీం 8 వ తేదీ నుండి 10వ తేదీ వరకు నిర్మల్ జిల్లా ఎన్టీఆర్ స్టేడియంలో పాల్గొనడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో వాణి స్కూల్ ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు రాజశేఖర్, తిరుపతి, ఉపాధ్యాయులు శ్యామ్, తాజుద్దీన్, నాగరాజ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పాత్రికేయులు కలీం అలీం పాషాలకు బీఆరెస్ నేత ఏనుగు మనోహర్ రెడ్డి పరామర్శ

**సూర్య, వేములవాడ**



వేములవాడ పట్టణంలో పాత్రికేయులు కలీం పాషా, అలీం పాషా తల్లి మహమ్మద్ షఫీయా ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి సోమవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే ఇటీవల గుండె పోటుతో మరణించిన ఏదుల దేవయ్య కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ ఐలవేని రాజేందర్, గొట్టం అంజయ్య, అంజత్ పాషా, అహ్మద్ షరీఫ్, మహేష్, శీలం విజయ్ యాదవ్ ఉన్నారు.

## బాధిత కుటుంబాలకు కొండూరు పరామర్శ

**సూర్య, గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం దోసల గూడెం కాలనీకి చెందిన జెల్ల బుదయ్య తల్లి రాజవ్వ ఆదివారం మరణించగా సోమవారం రోజున న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి సుద్దాల దేవయ్య లు బుదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రాజవ్వ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వీరివెంట సెస్ డైరెక్టర్ గోరీనేని నారాయణ రావు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ మాజీ ఎంపిటిసి ఎగదండి స్వామి నాయకులు రాగిశెట్టి నారాయణ ఏడబోయిన రాజు రెడ్డిమల్ల రాజానర్సు గడ్డి హరీష్ బండ రమేష్ దోసల చంద్రం లతో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

**-అంత్యక్రియల్లో...**

గంభీరావుపేట మండలం శ్రీ గాద గ్రామానికి చెందిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు తండ్రి నర్సయ్య మరణించగా సోమవారం న్యాప్స్ కాబ్ చెర్మన్ కొండూరు రవీందర్ రావు అంత్యక్రియలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎన్నికైన ప్రగతి విద్యార్థి

**సూర్య,రాయికల్**



రాయికల్ పట్టణ కేంద్రంలోని ప్రగతి ఉన్నత పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి దానవేణి రిశ్వంత్ ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు హుజూరాబాద్ లో నిర్వహించగా,అందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, రాయికల్ మండలం నుండి రాష్ట్రస్థాయికి ఎన్నికైన ఏకైక విద్యార్థిగా నిలిచాడు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం దానవేణి రిశ్వంత్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బాలె జయశ్రీ శేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా రాణించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాల పిఈటి మహేష్ ని అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ బాలె జయశ్రీ శేఖర్,అకాడమిక్ డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## అధికారులకు సమగ్ర సర్వే పై శిక్షణ

**సూర్య, గంగాధర**

గంగాధర మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సమగ్ర సర్వే పై ప్రత్యేక శిక్షణ ఇచ్చినట్లు మండల అభివృద్ధి అధికారి ధమ్మని రాము తెలిపారు. ఈ సర్వేలోసామాజిక, ఆర్థిక, విద్యా, ఉపాధి, రాజకీయ మరియు కుల సర్వేలో ఉంటుందని, ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యకార్యనిర్వాహణాధికారి, ప్రత్యేక అధికారి పాల్గొని అధికారులకు దిశా నిర్దేశం చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ డి.జనార్ధన్ రెడ్డి, ఏ ఎస్ ఓ చిన్నయ్య, టి ఓ టి సంపత్ కుమార్ ఎన్యూమరేట్, ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తహసిల్దార్

**సూర్య,రాయికల్**



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అల్లిపూర్ పరిధిలోని అల్లిపూర్ పెద్దమ్మ గుడి,అయోధ్య గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సోమవారం రోజున తహసిల్దార్ ఖయ్యూం,సంఘ అధ్యక్షులు రాజలింగం యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు మద్దతు ధర లభిస్తుందని,రైతులు కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు జితేందర్,రాజిరెడ్డి,బక్కయ్య,వెంకటేశ్వర్ రావు, గ్రామ నాయకులు గంగారెడ్డి,మోరా వెంకటేశ్వర్లు, సాగర్ రావు,ఏఈఓ సుమలత, సీఈఓ ఉపేందర్ రావు,రైతులు,సంఘ సిబ్బంది పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ

# నియోజకవర్గాల ఓటర్ల నమోదుకు ఏర్పాట్లు

**- నవంబర్ 6 వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు - డిసెంబర్ 30 న ఓటరు తుది జాబితా**

**- కలెక్టర్ పమేలా సత్పతి వెల్లడి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ, పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గాలకు చెందిన అర్హత కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు హక్కు నమోదు కోసం ఈ నెల ఆరవ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చని కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటన లో పేర్కొన్నారు పై నాలుగు జిల్లాలతో కూడిన ఉపాధ్యాయ శాసన మండలి నియోజకవర్గ స్థానంతో పాటు, పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ స్థానం నుండి. ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రస్తుత ఎమ్మెల్సీ సభ్యుల కాలపరిమితి 2025 మార్చి 29 నాటితో ముగియనుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఖాళీ కానున్న ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా ఎలక్షన్ కమిషన్ అర్హత కలిగిన ఓటర్లకు పేర్ల నమోదు కోసం అవకాశం కల్పిస్తూ సెప్టెంబర్ 30న పబ్లిక్ నోటీసును జారీ చేయడం జరిగిందని తెలిపారు. అక్టోబర్ 16, 25 వ తేదీలలో రెండు పర్యాయాలు పత్రికాముఖంగా కూడా ప్రకటనలు. జారీ చేయడం జరిగిందని అన్నారు. 2024 నవంబర్ 06 వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తులు చేసుకోవాలని, ఏఈఆర్టీ కార్యాలయాల్లో నేరుగా కూడా ఓటర్లు దరఖాస్తులు సమర్పించవచ్చని సూచించారు. గతంలో ఓటు హక్కు వినియోగించుకున్న వారు సైతం మరోసారి తప్పనిసరిగా ఓటు హక్కు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గడువులోపు దాఖలైన దరఖాస్తులను పరిశీలించిన మీదట నవంబర్ 23న ముసాయిదా ఓటరు. జాబితాను ప్రకటించడం జరుగుతుందన్నారు. ముసాయిదా జాబితాపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 23 వ తారీకు నుండి డిసెంబర్ 09 వ తేదీ వరకు తెలియజేయవచ్చని అన్నారు. 2024 డిసెంబర్ 30 న నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్, కరీంనగర్ జిల్లాలతో కూడిన గ్రాడ్యుయేట్స్,



టీచర్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ స్థానాలకు సంబంధించిన తుది ఓటరు జాబితాను వెలువరించడం జరుగుతుందన్నారు, దీనిని దృష్టిలో పెట్టుకుని అర్హులైన ఓటర్లు జాబితాలో పేర్ల నమోదు కోసం నవంబర్ 06 వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. తదుపరి ఫిర్యాదులు మరియు అభ్యంతరాలు స్వీకరించు సమయంలో కూడను అర్హులైన వారు ఓటర్లు జాబితాలో తమ పేర్లను నమోదు చేసుకోవచ్చును మరియు ఇట్టి ప్రక్రియ నామినేషన్ చివరి తేది వరకు కూడా తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకొనుటకు అవకాశం కల్పించబడుతుంది కావున పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఓటర్లు ఫారం-18 లో, ఉపాధ్యాయ నియోజకవర్గ ఓటర్లు ఫారం-19 లో దరఖాస్తులు చేసుకోవాలని అట్టి ప్రకటనలో కలెక్టర్ వెల్లడించారు.

# ధాన్యం కొనుగోలు చేయండి.. రూ.500 బోనస్ ఇవ్వండి

**- తహసీల్దారుకు వినతిపత్రం సమర్పించిన బిజేపి నేతలు**

**సూర్య శంకరపట్నం/ కరీంనగర్ ప్రతినిధి**

రైతుల పంట ( వడ్లను) తక్షణం కొనుగోలు చేయాలని, మద్దతు ధరతో పాటు రూ. 500బోనస్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బిజెపి శంకరపట్నం మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో సోమవారం మండల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి జిల్లాకు ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో రైతుల పంట కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన కొనేదిక్కు లేకుండా పోయిందన్నారు. పలు గ్రామాల్లో ఇప్పటికీ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించని దుస్థితి ఉందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వడ్ల కుప్పలను పోసుకొని రైతులు రోజుల తరబడి పంట కొనుగోలు కోసం ఎదురుచూస్తున్న దయనీయ పరిస్థితి ఏర్పడిందని, ముఖ్యంగా కొనుగోలు కేంద్రాలన్నీ వడ్ల కుప్పలతో



నిండిపోయి, స్థలం లేక రైతులు ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం కొనుగోళ్లు ప్రారంభించకపోవడం బాధాకరమన్నారు. వాతావరణ పరిస్థితులు, పలు ప్రాంతాల్లో కురిసిన అకాల వర్షానికి రైతులు పంట కాపాడుకోవడానికి అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోళ్ల విషయంలో చేస్తున్న ప్రకటనకు ఆచరణకు పొంతన లేకుండా పోయిందన్నారు. రైతుల పంట కొనుగోళ్ళ విషయంలో ప్రభుత్వం ఎలాంటి ఆంక్షలు , కొర్రీలు పెట్టకుండా పూర్తిస్థాయిలో పంటను కొనుగోలు చేయాలని , వడ్ల కొనుగోళ్ల ను తక్షణం ప్రారంభించాలని , అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి , కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూ. 500 బోనస్ వెంటనే ఇవ్వాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.అలాగే కొనుగోలు కేంద్రాలలో కోసం రైతుల కు కనీస వసతులు ఏర్పాటు చేయాలని , కొనుగోలు కేంద్రాల్లో రైతులు నీడ పట్టున ఉండడానికి చర్యలు తీసుకొని , త్రాగునీరు, టార్పాలీన్లు అందుబాటులో ఉంచాలనిఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కొయ్యడ అశోక్, మండల ఎస్సీ మోర్చా అధ్యక్షులు కనకం సాగర్, శక్తి కేంద్ర ఇన్చార్జులు రాసమల్ల శ్రీనివాస్, బొజ్జ సాయిప్రకాష్, చెర్ల శ్రీనివాస్, దాసరి సంపత్, వడ్లకొండ రాజేందర్, రెడ్డి శ్రీనివాస్, అనీల్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల కళ్ళలో ఆనందం చూడటమే ప్రభుత్వ లక్ష్యం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్**

**సూర్య గంభీరావుపేట**

రైతుల కళ్ళలో ఆనందం చూడడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమిరిశెట్టి తిరుపతి లు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వంలొ బిఆర్ ఎస్ నాయకులు కొంతమంది రైస్ మిల్లర్లతో కుమ్మక్కై ఆరుగాలం చేసి పంట పండించిన రైతులను అనేక రకాలుగా ఇబ్బందులకు గురిచేసిందని రైస్ మిల్లర్లకు బకాయిలు ఇవ్వలేదని ఆరోపించారు. రైతులు పండించిన



ధాన్యానికి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ముందుగానే ప్రారంభించామని కొంతమంది బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారు తొత్తులుగా మారి రైతులను తప్పదోవ పట్టిస్తున్నారని దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షుడు పాపగారి రాజు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్ర రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రాజ్ గౌడ్, ఏఎంసీ డైరెక్టర్లు రాజనర్సు లింగం ప్రభాకర్ గంగరాజు గౌడ్ ఏండి ఆజం సత్తయ్య విట్టల్ బాలు రెడ్డి నేతలు అంజిరెడ్డి గౌరీ శంకర్ బాలయ్య నర్సింలు బుమరాజం నుశ్రాతుళ్ళ లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్భాటంగా ప్రారంభించి రైతులను అరిగోసపెడుతున్న ప్రభుత్వం

**- మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు**

**సూర్య, ఇల్లంతకుంట**



దాన్యం కొనుగోళ్ల కేంద్రాలు అర్భాటంగా మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపెల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా లు కలిసి ప్రారంభించి,ఇప్పటి వరకు కుడా ధాన్యాన్ని తూకం వేయకుండా రైతులను అరిగోస పెడుతున్నారని జడ్పి మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు అన్నారు. సోమవారం మండల కేంద్రం తో పాటు, పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన కేంద్రాలను బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పల్లే నర్సింహారెడ్డి,జడ్పి మాజీవైస్ చైర్మన్ సిద్ధం వేణు,సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి,జిల్లా, మండల నాయకులు కలిసి పరిశీలించారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన వాగ్దానాలన్నీ తుంగలో తొక్కిందని,ఆర్భాటంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు గింజ కూడా కొనుగోలు చేయలేదనిఅన్నారు. రైతులు ఆరుగాలం శ్రమించి వేలాది రూపాయల పెట్టుబడి పెట్టి పంట చేతికొచ్చిన తర్వాత ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయకపోవడంతో దిక్కులేక దళారులకు తక్కువ ధరకు అమ్ముకుని నష్టపోతున్నారన్నారు.ప్రభుత్వం వెంటనే మిల్లర్లతో చర్చలు జరిపి ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలని, రైతులకు రైతుభరోసా 15000లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోబి ఆర్ ఏస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి సాదుల్, ఎండ్ర చందన్, కూనబోయిన రఘు, దొంతుల శంకర్, అంతగిరి భాస్కర్, ఎండి సలీం, అవారి బాబు, చలువాల పరుశు రాం, దయాల మహేష్, పత్రి అంజయ్య, జట్టి నవీన్, దారవేణి పరశు రాములు, ఇల్లంతకుంట రైతులు పాల్గొన్నారు

## గెస్ట్ హౌస్ నిర్మాణానికి స్థలం పరిశీలన

**సూర్య భీమ్‌గల్**



పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు సోమవారం అధికారులు గెస్ట్ హౌస్ నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం లింబాద్రి గుట్ట వద్ద కనీసం రెండు ఎకరాల స్థలం గెస్ట్ హౌస్ నిర్మాణం కొరకు అవసరం ఉంటుంది. టీపీసీసీ చీఫ్ ఆదేశాల మేరకు ఆర్మూర్ ఆర్డీవో రాజగౌడ్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి లింబాద్రి గుట్ట కు చేరుకున్నారు. ఆ ప్రాంతం లో గెస్ట్ హౌస్ నిర్మాణా నికి అనుకూలంగా ఉన్న స్థలాలను పరిశీలించారు. ఆలయానికి సంబం దించిన ఎకరం స్థలం అనుకూలంగా ఉంటుందని నిర్ధారించారు. గెస్ట్ హౌస్ నిర్మాణం కొరకు ఇచ్చే ఆలయ స్థలం ఎకరానికి బదులుగా సమీపంలో ఎక్కడైనా రెండు ఎకరాలు ఇచ్చేందుకు చూస్తామని ఆర్డీవో పేర్కొన్నారు. ఈ విషయం జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక చేస్తామని తెలిపారు. స్థలాన్ని పరిశీలించిన వారిలో ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ మొహమ్మద్ షబ్బీర్, సీఐ నవీన్ కుమార్, ఎస్సై మహేష్, నాయకులు కన్నె సురేందర్, సంగ్యా నాయక్, జగన్ తదితరులు ఉన్నారు. గెస్ట్ హౌస్ నిర్మాణం కొరకు పీసీసీ అధ్యక్షులు రూ ఐదు కోట్లు విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఒప్పించినట్టు సమాచారం.

## విద్యుత్ డివిజన్ కార్యాలయం ముందు ఆర్టిజన్ కార్మికులు నిరసన

**సూర్య, ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి డివిజన్ పరిధిలో విద్యుత్ ఉపకేంద్రాల్లో పని చేస్తున్న ఆర్టిజన్ కార్మికులు శ్రమదోపిడి గురి అవుతున్నమని ఆర్టిజన్ కార్మికుల యూనియన్ సభ్యులు విద్యుత్ కార్యాలయం ముందు సోమవారం నిరసన వ్యక్తం చేశారు అనంతరం ఆర్టిజన్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు మాట్లాడుతూ ఉప కేంద్రాల్లో పనిచేస్తున్న మాకు శ్రమదోపిడి గురిచేస్తూ జీవితంలో కోత పెడుతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు ప్రతిరోజు 8 గంటలు డ్యూటీ చేస్తున్నా మేము నెలకు 248 గంటల డ్యూటీ నిర్వహిస్తున్నామని తెలిపారు ఎల్లారెడ్డి డివిజన్ అధికారులు నువ్వు చేసే పని గంటలకంటే అదనపు పని దినాలు చేయాలని భయభ్రాంతులకు గురి చేస్తున్నారనీ ఆవేదన చెందారు అదనపు పని దినాలు చేయకుంటే దీన్ని సాకుగా చూపి అధికారులు మా జీతాలపై కోత పెడుతున్నట్లుగా తెలిపారు చేయాలని లేనియెడల తమ జీవితంలో కోత పేడుతున్నట్లుగా ఆవేదన వ్యక్తం చేశారు ఇలాంటి చర్యలను ఆర్టిజన్ కార్మికులు తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు ఎన్ని గంటల షిఫ్ట్ డ్యూటీ లే చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు విద్యుత్ పై అధికారులు స్పందించి ఎనిమిది గంటల షిఫ్ట్ డ్యూటీలు వేయాలని తమ న్యాయం చేయాలని విద్యుత్ పై అధికారులకు తెలియాలని ఇలా నిరసన చేస్తున్నావా అని తెలిపారు ఈ కార్యక్రమంలో టీజీ ఎన్ పి సిడిల్ అధ్యక్షుడు ఏ శ్రీకాంత్, ఎల్లారెడ్డి డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్ ఎల్లారెడ్డి డివిజన్ సెక్రెటరీ రాజా గౌడ్ తోపాటు ఉపకేంద్ర ఉద్యోగులు పాల్గొన్నారు.

# కల్లాల వద్దే ధాన్యం కొనుగోళ్ళు

## - ధర తక్కువైన అమ్ముకుంటున్న వైనం - ప్రభుత్వం మొండిచేయితో... ప్రైవేట్ వ్యక్తులను ఆశ్రయిస్తున్న రైతులు

**సూర్య, హుజురాబాద్:(4,5,6)**

ధాన్యం కొనుగోలు చేయడంలో ప్రభుత్వం బాధ్యత మరిచి అచేతనంగా ఉండడంతో కుప్పలుగా పోసిన ధాన్యంను ఏం చేయాలో తెలియక, వాతావరణ మార్పులు సంభవించి అకాల వర్షం పడితే తమ బతుకు ఆగమవుతుందని భావించిన రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో మద్దతు ధర కంటే ధర తక్కువైనా కల్లాల వద్దనే రైతులు ధాన్యం విక్రయిస్తున్నారు. వరి పంట కోతలు పూర్తయి మూడు వారాలకు పైగా గడిచినప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రారంభించక పోవడంతో అకాల వర్షం పడితే తమ పరిస్థితి ఏమిటి అని భయాందోళనల మధ్య ధాన్యం కుప్పల మధ్య దుర్భర పరిస్థితి రైతు ఎదుర్కొంట ున్నాడు. ఈ పరిస్థితుల్లో హుజురాబాద్ మండలం లోని పలు గ్రామాలలో పలువురు వడ్ల కొనుగోలు దారుల కు కల్లాల వద్దనే ధాన్యాన్ని బస్తాలలో నింపి విక్రయిస్తున్నారు. ధాన్యానికి ప్రభుత్వం మద్దతు





ధర ఏ గ్రేడ్ ధాన్యానికి 2350 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలను ప్రకటించి%శీ%ది. సన్న రకానికి మరో 500 అదనంగా ప్రకటించింది. దీంతో రైతులు హుజురాబాద్ మండలంలో ఈ సీజన్ లో సన్నరకం ను 21,353 ఎకరాల్లో సాగు చేశారు. దొడ్డు రకం కేవలం 900 ఎకరాల్లోనే సాగైంది. సన్న రకం ధాన్యానికి మద్దతు ఇస్తామని ప్రభుత్వం చెప్పింది కానీ దానికి అనేక రకాల కొర్రీలను పెడుతుందని రైతులు వాపోతున్నారు. వివిధ రకాల నిబంధనలు ఉండడంతో తమకు బోనస్ అందదేమో అని మదన పడుతున్నారు. ధాన్యం కుప్పలుగా పోసి మూడు వారాలకు పైగా అవుతుండడంతో ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని అయోమయ పరిస్థితిలు ఉండడంతో రైతులు తప్పనిసరి పరిస్థితుల్లో 1900 నుండి 2100 లకే ధాన్యాన్ని ప్రైవేటు వ్యక్తులకు విక్రయిస్తున్నారు. విక్రయించిన ధాన్యానికి డబ్బులు నెలరోజులు గడువు ప్రైవేట్ వ్యక్తులు ఇస్తున్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తే మద్దతు ధరతో పాటు డబ్బులు కూడా వారం రోజుల్లో రైతుల అకౌంట్ లో చేరేవి కానీ ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకోకపోవడంతో మిల్లర్లు తాము కొనుగోలు చేయమని మొరాయిస్తుండడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తక్కువ ధరకే తమ ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే ధర కన్నా 700 రూపాయల తక్కువకు అమ్ముతూ నష్టపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మిల్లర్లతో చర్చలు జరిపి రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు.

**రైతుల బాధలు ప్రభుత్వం పట్టించుకోదా**
**- బింగి కరుణాకర్**



పండించిన ధాన్యం కుప్పలుగా రోడ్లపై మార్కెట్ యార్డులలో ఉండగా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసి మిల్లర్లకు కేటాయింపులు చేయకపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని రైతుల బాధలు ప్రభుత్వానికి అవసరం లేదా అని రంగాపూర్ మాజీ సర్పంచ్ బింగి కరుణాకర్ అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి రైతుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు.

# రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## - బిజెపి

**సూర్య, హుజురాబాద్**

ఆరుగాలం కష్టపడి పంటలు పండించిన రైతన్నకు ఆసరాగా ఉండాల్సిన ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బందుల పాలు చేస్తుందని బిజెపి నాయకులు అభిప్రాయపడ్డారు. సోమవారం హుజురాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ లో ధాన్యం ఆరబోసిన రైతుల వద్దకు బిజెపి నాయకులు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు తాము పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకొని వచ్చి రోజులు గడుస్తున్నప్పటికి కొనుగోలు చేసేవారు లేరని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు తమ ధాన్యాన్ని తీసుకొని వచ్చి రోజులు తరబడి ప్రభుత్వం ధాన్యం ఎప్పుడు కొనుగోలు చేస్తుందని



ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో మార్కెట్ యార్డులు కొనుగోలు కేంద్రాలలో కుప్పలు కుప్పలుగా ధాన్యం ఆరబోసి ఉంటుందని, రైతులు కుప్పల వద్ద మబ్బులను చూసుకుంటూ భయం భయంగా ఉంటున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు విషయంలో చేస్తున్న ప్రకటనలకు సంబంధం లేకుండా ఉందని అన్నారు. ఎప్పుడు కొనుగోలు చేస్తారనే విషయంలో మంత్రులకు గాని ప్రభుత్వానికి గాని స్పష్టత లేదని అన్నారు. పంట కొనుగోళ్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని, వడ్ల కొనుగోళ్ల ను తక్షణం ప్రారంభించాలని, అలాగే అన్ని రకాల సన్న వడ్లకు మద్దతు ధర చెల్లించి, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రూపాయలు 500 బోనస్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలని కోరుతూ హుజురాబాద్ తహశీల్దార్ కే. కనకయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు జి. రాజు, మండల అధ్యక్షులు ఆర్. కుమార్, బిజెపి జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, రైతు నాయకులు రావుల భాస్కర్ రెడ్డి, విజేందర్ రెడ్డి, తూర్పాటి రాజు, పడారి కొమురయ్య, పోతుల సంజీవ్, యాళ్ల సంజీవ రెడ్డి, తిప్పపత్తిని రాజు, గంగిశెట్టి ప్రభాకర్, తూముల శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, నరాల రాజశేఖర్, చైతన్య రెడ్డి, గంట సంపత్, చిదురాల శ్రీనివాస్ రెడ్డి, సంపత్ రెడ్డి, కొలిపాక వెంకటేష్, ఆవుల సదయ్య, కుసుమ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిస్సహాయులకు మానవతా దృక్పథం తో సేవ చేయండి

## - జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వైద్యులుగా మారిన తర్వాత వైద్య సేవలు అందించాలంటే ముందుగా నిస్సహాయత, మానవతా దృక్పథం యొక్క విలువలు తెలుసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని వైద్య



కళాశాలలో ఎంబీబీఎస్ 2024 బ్యాచ్ స్టూడెంట్స్ కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ డాక్టర్గా మారడం అనేది చిన్న విషయం కాదని, ఎంతో కృషి, పట్టుదల ఉంటే కానీ ఇక్కడివరకు రాలేరని దాని యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అదే విధంగా వైద్యులుగా మారిన తర్వాత వైద్య సేవలు అందించాలంటే ముందుగా నిస్సహాయత, మానవతా దృక్పథం యొక్క విలువలు తెలుసుకొని సేవ చేయాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ , ఎక్సలెన్స్ సర్టిఫికెట్లను కలెక్టర్ ప్రధానం చేశారు. ముందుగా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.%ూూ% ఖాద్రి మాట్లాడుతూ కళాశాల సౌకర్యాలను వివరించి విద్యార్థుల ప్రతిభను గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్ రాములు, వైద్యాధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లులకు ఇబ్బంది కలిగే విధంగా ప్రభుత్వ నూతన ప్రతిపాదనలు

## - జిల్లా రైస్ మిల్ వెల్ఫేర్ అసోసియేషన్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రభుత్వం రైస్ మిల్లులకు ఇబ్బంది కలిగే విధంగా నూతనంగా ప్రతిపాదనలు చేశారని జిల్లా రైస్ మిల్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. సోమవారం కరీంనగర్ లో జిల్లా రైస్ మిల్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దిగుమతి తీసుకున్న ధాన్యంపై 10 శాతం బ్యాంకు గ్యారంటీ ఇవ్వాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నం అని అన్నారు. బిల్లింగ్ ఛార్జ్,స్టోరేజ్ ఛార్జ్ ఇంతవరకు ఏ ప్రభుత్వాలు మాకు ఇవ్వలేదు. క్వింటాల్ ధాన్యానికి 30 రూపాయలు ఇవ్వడం మరి దారుణం అని అన్నారు. రైస్ మిల్ యజమానులను మోసగాళ్లు దొంగలుగా చిత్రీకరించవద్దని ప్రభుత్వాన్ని వేడుకుంటున్నాం. ప్రభుత్వమే బియ్యం తయారుచేసి మాకు 500 రూపాయలు మిల్లింగ్ చెల్లిస్తే చాలు అని అన్నారు. బేషరతుగా ప్రభుత్వం బ్యాంకు గ్యారంటీని వెనుకకు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నర్సింగరావు,ప్రధాన కార్యదర్శి తొడుపునూరి కరుణాకర్ ,డైరెక్టర్లు,సభ్యులు పాల్గొన్నారు.

# మహిళా కాంగ్రెస్ కార్యదర్శి ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతల కార్యక్రమం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ అసెంబ్లీ నియోజక వర్గంలోని 1 వ డివిజన్ లోని బస్తీ దవాఖానలో కరీంనగర్ జిల్లా మహిళా కాంగ్రెస్ కార్యదర్శి హసీనా బేగం ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సీమంతం కార్యక్రమానికి ముఖ్య అతిథిలు గర్భిణీ స్త్రీలకు సీమంతం చేసి పూలు, పండ్లు,పసుపు, కుంకుమలు అందించినారు. కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ పురుమల్ల శ్రీనివాస్, కరీంనగర్ రూరల్ మాజీ జడ్పిటిసి పురుమల్ల లలిత, మహిళా కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, 1 వ డివిజన్ ఇంచార్జ్ కొలగాని అనిల్, 20 వ డివిజన్ ప్రెసిడెంట్ ఎట్టెపు వేణు, అనూష, కవిత, మమత, పద్మ, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వవిద్య వ్యవస్థల భూముల పరిరక్షణకు కృషి

## - పెద్దపల్లి పట్టణంలో అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విస్తృత ప్రచారం

**పెద్దపల్లి సూర్య ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాల యజమాన్యాలకు పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంటు బకాయిలను విడుదలకు సహకరిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు... సోమవారం పెద్దపల్లి పట్టణంలో విస్తృతంగా పర్యటిం చారు. పలువురు పట్టబద్రులను కలిసి రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలు ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలలో మంచినీటి సదుపాయం, టాయిలెట్లు, ,ప్రహరి గోడలు అదనపు తరగతి గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని డిగ్రీ కళాశాలలో మౌళిక వసతుల ఏర్పా టుకు కృషి చేస్తా నని అన్నారు. చాలా చోట్ల ప్రభుత్వ భూములు అన్యాక్రాంత మవుతు న్నాయని.. కృషి చేస్తానని అన్నారు.. ఇటీవల కాగజ్ నగర్ పర్యటనలో రెబ్బన జూనియర్ కళాశాల లో అదనపు తరగతి లేక చెట్ల కింద చదువు కుంటున్న విద్యార్థులను చూసి చలించిపోయానని తరగతి గది నిర్మాణానికి తన వంతుగా 2 లక్షల రూపాయలు అందజేశానని గుర్తు చేశారు.

# జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా నూతన కార్యవర్గం నియామకం

**సూర్య సిరిసిల్ల టౌన్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు అద్వర్యంలో జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా ఉపా ధ్యక్షులుగా బిల్లా వెంకట్రాములు, ప్రధాన కార్యదర్శి భైరగోని గోపి,కార్యదర్శి ఎడ్ల నరేందర్ లను ప్రకటించారు. ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు మ్యాకల పర్శరాములు మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం విద్య,ఉద్యోగాల్లో,రాజకీయం గా జరుతున్న అన్యాయాన్ని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ పోరాటం చేసి బీసీ హక్కులను సాదించుకోవాలిసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంఘం నాయకులు లోకం వెంకటేష్,వేముల మహేష్, జక్కని చిరంజీవి, సుమన్,షార్పొద్దీన్, గాజుల మోహన్,బోనాల రవి,స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల నిర్వహణపై హెడ్ మాస్టర్లు దృష్టి సారించాలి

## - పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య-గోదావరిఖని:** పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలను సమర్థవంతంగా నిర్వహించేందుకు హెడ్ మాస్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. ఈ మేరకు సోమవారం జిల్లాలోని స్కూల్ కాంప్లెక్స్ హెడ్ మాస్టర్లు, మండల విద్య అధికారులకు, నోడల్ అధికారులకు స్థానిక ఎన్టీపీసీ లో నిర్వహించిన ఒకరోజు వర్క్ షాప్ లో కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించే విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని, టీ.ఎల్.ఎం విధానాల పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల సమర్థ నిర్వహణ స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల పటిష్ఠ పర్యవేక్షణతోనే సాధ్యమవుతుందని అన్నారు. పాఠశాలల్లో



గుణాత్మక విద్య మెరుగుపరచడానికి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయుల పర్యవేక్షణ గురించి కీలకమైన సూచనలు చేశారు. రాబోయే మూడు నెలల కాలంలో జిల్లాలో 80 శాతం మందికి పైగా విద్యార్థులు కనీస విద్య సామర్థ్యాలు సాధించే దిశగా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సమగ్ర శిక్ష సమన్వయకర్త పిఎం.షేక్ తదితరులతో ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఇండియన్ గ్రాండ్ మాస్టర్ అర్జున్‌కు సత్కారం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



ప్రపంచ చెస్ , ఒలంపియాడ్ లలో అద్వితీయ ప్రతిభ కనబరిచి విజయాలు సాధించిన ఇండియన్ గ్రాండ్ మాస్టర్ ఎరగైసి అర్జున్ ను ఆదివారం కరీంనగర్ జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి అను కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. భారత నెంబర్ వన్ గ్రాండ్ మాస్టర్ ప్రపంచ 3వ చదరంగం ఆటగాడిగా అర్జున్ 2800 రేటింగ్ నమోదు చేసి తొలిసారిగా తన స్వగృహం వరంగల్ కు వచ్చిన శుభ సందర్భాన్ని పురస్కరించుకొని జీనియస్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో అర్జున్ పాటు అతని తల్లిదండ్రులపూల ను ఘనంగా సన్మానించారు. చెస్ లో భారత్ ను ప్రపంచ నెంబర్ వన్ గా నిలపడమే తన లక్ష్యమని, భవిష్యత్తులో మెరుగైన కోచింగ్ తీసుకొని ముందుకు వెళ్తానని, చెస్ లో రాణించేందుకు ప్రతి ఒక్క క్రీడాకారులు ముందుకు రావాలని అర్జున్ తెలిపినట్లు జీనియస్ చెస్ అకాడమీ కోచ్, డైరెక్టర్ కంకటి అనుకుమార్ ఈ సందర్భంగా తెలిపారు. చెస్ క్రీడార ంగంలో అర్జున్ ఇండియా నంబ ర్ వన్ గా, ప్రపంచ మూడో స్థానంలో ఉండడం తెలంగాణకి గర్వకారణమని, రాబోయే రోజుల్లో తెలంగాణకు పేరు తేవాలని అను కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో జీనియస్ చెస్ అకాడమీ వ్యవస్థాపకులు కంకటి కనకయ్య, అర్జున్ తల్లిదండ్రులు డాక్టర్ శ్రీనివాస్ జ్యోతి, కోచ్ సృజన్ కుమార్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## నలంద డిగ్రీ కళాశాల విద్యార్థుల ఫ్రెషర్స్ డే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలోని నలంద డిగ్రీ కళాశాల కామర్స్ సీనియర్ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఫ్రెషర్స్ డే వేడుక జగిత్యాల లోని కరీంనగర్ రోడ్డు లోని వాసవి కళ్యాణ మంటపంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా ఆడి పాడి అలరించారు. అనంతరం ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఈ వేదికపై ప్రశంసా పత్రం, మోడల్ తో కరస్పాండెంట్ శ్రీపాద నరేష్ సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులు నిరంతర సాధన చేస్తూ తోటి విద్యార్థులతో పోటీ పడుతూ ముందుకు వెళ్ళాలని, డిగ్రీ తర్వాత ఉద్యోగ అవకాశాల కోసం పోటీ పరీక్షలకు తయారు అవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత ఉద్యోగ అవకాశాల కోసం వేలాది మందితో పోటీ ఎదుర్కోవాల్సి వస్తుందని, అందుకు ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొని దృఢంగా నిలవాలని, పోటీతత్వం తో చదివితే ప్రభుత్వ కొలువులు సంపాదించడం కష్టతరమైన పని కాదని వారున్నారు. ప్రతి విద్యార్థి తన ప్రతిభకు తగిన ఉద్యోగాన్ని ఎంచుకోవడం దానికోసం తోటివారితో పోటీపడి గెలుపు సాధించే దిశగా కష్ట పడటం అలవర్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నవ్య జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గాలిపెల్లి ఈశ్వర్, నలంద కాలేజి వైస్ ప్రిన్సిపాల్ సురేష్, అకడమిక్ కోఆర్డినేటర్ నరేందర్ రెడ్డి, లక్ష్మన్, సుధాకర్ తదితర అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వరి కోనుగోలు కేంద్రాలు ఏర్పాటు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఐకెపి ఆద్వర్యంలో వరి కోనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఐకెపి ఎపిఎం నరహరి తెలిపారు. మండలంలోని తక్కల్లపల్లి భూషణ్ రావు పేట, గంబీర్ పూర్, అంబారిపేట, తాండ్రియాల, బొమ్మెన, కథలాపూర్, దూలూరు, పోతారం, చింతకుంట గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మాట్లాడారు.రైతులు నేరుగా కోనుగోలు కేంద్రాలకు ధాన్యం ను తరలించి ప్రభుత్వం అందిస్తున్న మద్ధతు ధరను పొందాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిసిలు తెడ్డు అంజయ్య, అశోక్ , ఐకెపి సిబ్బంది నక్క రోషన్,బొడ్డు స్వప్న, మొలిగే స్వప్న, గొదూరి రాకేష్ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో శిశువుల తారుమారు

**సూర్య జగిత్యాల**



జగిత్యాల మాతాశిశు కేంద్రంలో శిశువుల తారుమారు కలకలం రేపింది. సోమవారం ఆస్పత్రిలో డెలివరికి వచ్చిన వారిలో వైద్య సిబ్బంది శిశులను అప్పగించే క్రమంలో ఒకరి శిశువుకు బదులు మరో శిశువును అప్పగించారు. తర్వాత గుర్తించిన సిబ్బంది మళ్లీ ఎవరి శిశువును వారికి అప్పగించారు. దీంతో వైద్య సిబ్బంది పై కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి శిశువు వారికి చేరటంతో ఊపిరి పీల్చుకున్నారు. నాలుగు రోజుల క్రితం ప్రసన్న అనే గర్బవతి కి వైద్య బృందం డెలివరి చేసి సోమవారం డిశ్చార్జ్ చేశారు. ఇంటికి వెళ్లే క్రమం లో శిశువు మారిందని వైద్య సిబ్బంది ఫోన్ చేశారు. పేరెంట్స్ తిరిగి శిశువు ను అప్పగించి తమ శిశువు ను తీసుకువెళ్లారు.

## గంజాయి అమ్మినా కొన్నా చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవు

**సూర్య మేడిపల్లి**



బిజగిత్యాల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మెట్పల్లీ డీఎస్పీ ఉమా మహేశ్వర రావు పర్యవేక్షణలో కోరుట్ల సీ ఐ సురేష్ బాబు ఆద్వర్యంలో మేడిపల్లి ఎస్సై శ్యామ్ రాజ్ పోలీస్ సిబ్బంది అనిల్ కుమార్,చంద్ర శేఖర్, భగవాన్ లు కలసి మేడిపల్లి మండల కేంద్రము లోని స్థానిక పీ ఎన్ ఆర్ గార్డెన్ సమీపంలో సయ్యద్ యూసుబ్ అలియాస్ ఫహాద్ 22 అనే యువకుడు తన స్కూటీ లో సోమవారం రోజు 165గ్రాముల గంజాయి నీ ఉమ్మడి మేడిపల్లి మండలంలో అమ్మేందుకు తరలిస్తుండగా తాజా సమాచారం తో పట్టుకొన్నారు.ఈ సందర్భంగా డీఎస్పీ ఉమా మహేశ్వర రావు మాట్లాడుతూ మేడిపల్లి, బీమారం ఉమ్మడి రెండు మండలాల ప్రజలు,యువకులు ఎవరైనా చెడు వ్యసనాలకు బానిస కావద్దని,వాటికి అలవాటు పడి భవిషత్ ను నాశనం చేసుకోవద్దని అన్నారు.ఎవరైనా గంజాయిని త్రాగిన,కొన్నా, అమ్మినా చట్టరీత్య కఠిన చర్యలు తప్పవు అని హెచ్చరించారు.గంజాయిని అమ్మే నిందితుల గురించి సమాచారం పోలీసులకు తెలియజేయాలని కోరారు.సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని అన్నారు.ఈ సందర్భంగా గంజాయిని అమ్మే నిందితున్ని చాకచక్యంగా వ్యవహరించి పట్టుకొన్న ఎస్సై శ్యామ్ రాజ్, పోలీస్ సిబ్బంది నీ జిల్లా ఎస్పీ,మేట్పల్లి డీఎస్పీ లు అభినందించారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం పాలాభిషేకం

**సూర్య పెగడపల్లి**



ఎస్సీ ఎస్టీ మైనారిటీ హాస్టల్లో భోజన వసతులు పెంచుకోవడం కోసం నలబై శాతం మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచినందుకు హర్షిస్తూ మండల కేంద్రంలోని కస్తూరిబా విద్యాలయంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లక్ష్మణ్ కుమార్ చిత్రపటాలకు మండల కాంగ్రెస్ నాయకులు, విద్యార్థులు పాలాభిషేకం చేశారు. గత ప్రభుత్వంలో హాస్టల్ విద్యార్థులను ఎవరు పట్టించుకోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన పది మాసాలకే హాస్టల్ లో ఉండి చదువుకుంటున్న పేద విద్యార్థులందరికీ మంచి భోజన సౌకర్యం అందించడం, హాస్టల్లో వసతులు పెంచడం కోసం భోజనం కాస్మెటిక్ చార్జీలు పెంచినందున ముఖ్యమంత్రి , విప్ కు నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా ఎస్ ఓ మీనాక్షి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర రాములు గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఒరుగల శ్రీనివాస్, కడారి తిరుపతి, తడగొండ రాజు, తిరుపతి, చెట్ల కిషన్, మందపల్లి అంజయ్య, ఇస్లావత్ రవి నాయక్, మద్దెల సుధీర్, తోట మల్లేశం, లింగంపల్లి మహేష్ ,దీకొండ మహేందర్, కుంచ రాజేందర్ బత్తిని చంద్రశేఖర్ , అంజి నాయక్, అక్కనపల్లి నాంపల్లి ,కట్ల శ్రీనివాస్, ఎడ్ల శ్యాంసుందర్ రెడ్డి, దుర్గాప్రసాద్, రాచర్ల రమేష్ ,బొడ్డు రమేష్ కొలిపాక ఆనందం, మల్యాల ఎల్లయ్య , వంశీధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ విప్, కేంద్ర సహాయ మంత్రి

**సూర్య - కథలాపూర్**



మండలంలోని తక్కల్లపల్లి గ్రామ సమస్యలను సోమవారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ల దృష్టికి తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించినట్లు విడిసి అధ్యక్షుడు మిట్టపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ విప్ ను ఆయన నివాసం వేములవాడ లో కలిసి తక్కల్లపల్లి - సిరికొండ బ్రిడ్జి నిర్మాణంను పూర్తి చేయాలని, గ్రామంలో నూతనంగా విద్యుత్ సబ్ స్టేషన్ ను మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశామని దానిని ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు.ఆ అనంతరం కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ని కరీంనగర్ లో కలిసి గ్రామంలోని భోగేశ్వర స్వామి ఆలయ భూమి ఆక్రమణకు గురైందని ఆ భూమిని ఆలయంకు అప్పగించాలని వినతి పత్రం అందజేయగా దానికి ఆయన స్పందించి హామీ ఇచ్చినట్లు చెప్పారు.ఈ సందర్భంగా విడిసి సభ్యులు పంది శ్రీకాంత్, చిలివేరీ రమేశ్, బొడ్డు మురళి, కొమ్ముల మల్లయ్య, ఎస్కి గంగన్న, తాళ్లపల్లి నర్సయ్య, కల్లెడ రాజు, బలగం లింగారెడ్డి, గుగ్గిళ్ళ లచ్చన్న, పోచంపల్లి సాయబు, రామగిరి లింబాద్రి, బూపెల్లి రాజేందర్ తదితరులు ఉన్నారు.



## వేములవాడ - కోరుట్ల రహదారిపై విద్యార్థుల ధర్నా

**సూర్య - కథలాపూర్**

కోరుట్ల - వేములవాడ రహదారి పై సోమవారం మోడల్ స్కూల్ విద్యార్థులు బస్సును పున: రుద్ధరించాలని ధర్నా, రాస్తారోకో నిర్వహించారు .తాండ్రియాల, గంభీర్ పూర్ గ్రామాలకు చెందిన 60 మంది విద్యార్థులు రోడ్డు పై బైఠాయించి రద్దు చేసిన బస్సును వెంటనే యదావిధిగా కొనసాగించాలని నిరసన తెలిపారు. కోరుట్ల నుండి కథలా పూర్, తాండ్రియాల మీదుగా బస్సు నడిపే వారని, దసరా నుండి ఆ బస్సును రద్దు చేయడంతో మేము మా గమ్యాలకు చేరుకోవడం రాత్రి అవుతుందని, దీంతో మేము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకొని పోలీసులు అక్కడికి చేరుకొని కోరుట్ల డిపో మేనేజర్ తో మాట్లాడి, సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో విద్యార్థులు ధర్నాను విరమించారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మండలంలోని కమాన్ పూర్, సిద్దిపల్లె, ములకలపల్లి, రాజాపూర్, గుండారం, పేరపల్లి గ్రామాల్లో సోమవారం సెర్ఫ్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడారు. 2024-25 ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కనీస మద్దతు ధర క్వింటాలుకు గ్రేడ్ “ఏ” రకానికి రూ, 2320 లుగా, సాధారణ రకానికి రూ, 2300 లుగా మద్దతు ధరను ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. రైతులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా దాన్యాన్ని తీసుకొచ్చి కనీస మద్దతు ధరను పొందాలని కోరారు. దళారులకు తక్కువ ధరకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని సూచించారు. అలాగే రైతులు వరి ధాన్యాన్ని తేమ శాతం 17 ఉండేవిధంగా, చెత్త,తాలు, మట్టి పెళ్ళలు, రాళ్లు, పాడై పోయిన, రంగు మారిన, మొలకత్తిన, పురుగు తిన్న ధాన్యం, పూర్తిగా తయారు కానీ, ముడుచుకుపోయిన ధాన్యం, తక్కువ రకముల మిశ్రమం లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వాసంతి, మండల వ్యవసాయ అధికారి రామకృష్ణ, ఆర్. ఐ గౌతమ్, జూనియర్ అసిస్టెంట్ కిరణ్, ఏ. పీ. ఎం శైలజా శాంతి, సీసీ లు శ్రీనివాస్, రైతులు, హమాలీలు, ధాన్యం కొనుగోలు నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఓసీపీ-1 ప్రాజెక్ట్ అధికారికి ఘన సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 డివిజన్ ఓసీపీ-1 ప్రాజెక్ట్ బేస్ వర్క్ షాప్ లో జనరల్ మేనేజర్ గా పదోన్నతి పై కార్పొరేట్ ఎస్టేట్ కు బదిలీ పై వెళ్తున్న సందర్భంగా నలజాల రాధాకృష్ణ ను తోటి అధికారులు, కార్మిక సంఘాలు, ఉద్యోగులందరు ఘనంగా సత్కరించారు. రాధాకృష్ణ సేవలు కొనియాడారు. సీనియర్ పిఓ వడ్లకొండ సునీల్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఓఎం ఉదయ్ హరిజన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, 10వ గని మేనేజర్ పోలు సుధాకర్, హెచ్ ఓడి సత్యనారాయణ, ఇతర అధికారులు, నాయకులు గడ్డం తిరుపతి, ఎనగందుల సదానందం, నక్క రమేష్, నరిమెట్ల శ్రీనివాస్, జక్కుల దామోదర్ రావు, పంజాల వెంకటేశ్వర్లు, కాంతాల కిషన్ రెడ్డి, తుంగపిండి ఆనంద్, ఐఎన్టీయూసీ బ్రాంచ్ సెక్రటరీ జక్కుల దామోదర్ రావు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్లు, సేఫ్టీ. మైన్ కమిటీ మెంబెర్స్, కాంట్రాక్టు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.